సైన్స్ అండ్ టెక్నాలజీ

### బ్రహ్మోస్ పరీక్ష విజయవంతం




సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణికి సంబంధించిన నౌకావిధ్వంసక మోడల్‌ను 2019 జూన్ 5న విజయవంతంగా పరీక్షించారు. ఒడిశాలోని ఛాందీపూర్‌లో గల ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ లోని 3వ కాంప్లెక్స్ నుంచి బ్రహ్మోస్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించారు. భారత్ , రష్యా సంయుక్తంగా ఈ క్షిపణిని రూపొందించాయి. త్రివిధ దళాలకు ఈ క్షిపణిని అందించారు. నేల ,నీరు, నింగి ఎక్కడి నుంచైనా దీన్ని ప్రయోగించవచ్చు. ఇది ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి.

### తగ్గిన జీడీపీ వృద్ధిరేటు

2018-19 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో భారత జీడీపీ వృద్ధిరేటు మందగించింది. కేంద్ర గణాంక కార్యాలయం 2019 మే 31న విడుదల చేసిన 2018-19 నాలుగో త్రైమాసిక జీడీపీ వృద్ధిరేటు అయిదేళ్ల కనిష్ఠ స్థాయి 5.8 శాతంగా నమోదైంది. 2018-19 మొత్తం ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధిరేటు 6.8 శాతంగా సీఎస్‌వో లెక్కగట్టింది. ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ, తయారీ రంగాలు నిరాశపరిచాయి. 2017-18లో 7.2 శాతంగా ఉన్న జీడీపీ వృద్ధిరేటు 2018-19లో 6.8 శాతానికి తగ్గింది. మోదీ ప్రధానిగా మొదటి సారి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి 2014-15లో 7.4 శాతం, 2015-16లో8.2 శాతం, 2016-17లో 7.1 శాతం వృద్ధి రేటు నమోదైంది. 2018-19 చివరి త్రైమాసికం జీడీపీ వృద్ధి రేటు చైనా వృద్ధి రేటు కంటే తక్కువగా ఉంది. దేశంలో బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల్లో నెలకొన్న సంక్షోభమే వృద్ధి రేటు మందగించడానికి ప్రధాన కారణంగా ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల్లో నెలకొన్న సంక్షోభం ప్రభావం వినియోగంపై పడటంతో వృద్ధి మందగించింది. 2019-20 ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రైమాసిక వృద్ధి రేటుపై కూడా ఈ ప్రభావం ఉండవచ్చు. రెండో త్రైమాసికం నుంచి వృద్ధి పుంజుకోవచ్చు. భారత దేశ తలసరి ఆదాయంలో కూడా 10 శాతం వృద్ధి నమోదైంది. 2018-19లో తలసరి ఆదాయం రూ.1,26,406కు చేరింది.

# కీలక వడ్డీరేట్లు తగ్గించిన రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా

నియామకం

### భారత వాతావరణ శాఖ డీజీగా మృత్యుంజయ మహాపాత్రో

భారత వాతావరణ శాఖ(ఐఎండీ) డైరెక్టర్ జనరల్‌గా మృత్యుంజయ మహాపాత్రో 2019 జూన్ 5న నియమితులయ్యారు. తుపాను హెచ్చరికల స్పెషలిస్టు మహాపాత్రో ఐఎండీలో జీ గ్రేడ్ శాస్త్రవేత్తగా పనిచేస్తున్నారు. ఐఎండీలో చేరక ముందు పాత్రో చాందీపూర్ లోని డీఆర్‌డీవోలో శాస్త్రవేత్తగా పనిచేశారు. 2019 ఆగస్టు 1 నుంచి ఐఎండీ డీజీగా మహాపాత్రో బాధ్యతలు చేపడతారు. ఐఎండీలో తుఫాను హెచ్చరికల విభాగానికి హెడ్‌గా పనిచేసిన మహాపాత్రో వివిధ తుఫానులకు సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని అందించారు.

### మరో సారి జాతీయ భద్రతా సలహాదారుగా అజిత్ ధోవల్

భారత జాతీయ భద్రతా సలహాదారుగా మరోమారు అజిత్ ధోవల్ నియమితులయ్యారు. మరో ఐదేళ్ల పాటు ధోవల్ జాతీయ బద్రతా సలహాదారుగా సేవలందించనున్నారు. 2014-19 మధ్య ఎన్ఎస్ఏకు సహాయమంత్రి హోదా ఇచ్చిన ప్రభుత్వం ఈ మారు క్యాబినెట్ మంత్రి హోదా ఇచ్చింది. ఇండియన్ జేమ్స్‌బాండ్‌గా ప్రసిద్ధి చెందిన ధోవల్ దేశ భద్రత కోసం రా ఏజెంట్‌గా చాలా సంవత్సరాలు పాకిస్థాన్‌లో రహస్య జీవితం గడిపారు. ధోవల్ 1968 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. 33 ఏళ్ల పాటు ఇంటెలిజెన్స్ అధికారిగా జమ్మూకశ్మీర్, పంజాబ్ ,ఈశాన్య రాష్ట్రాల్లో సేవలు అందించారు. ఐబీ చీఫ్‌గా పనిచేసిన ధోవల్ యూరీ సర్జికల్ దాడులకు, బాలాకోట వైమానిక దాడులకు పథకరచన చేసి ఉగ్రవాదులను తుదముట్టించారు.

### యుఎన్‌జిఎ అధ్యక్షుడిగా మహ్మద్ బందే



ఐక్యరాజ్య సమితిలో నైజీరియా రాయబారిగా ఉన్న తిజ్జానీ మహ్మద్ బందే ఐక్యరాజ్య సమితి సాధారణ సభ 74 వ సెషన్‌కు అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ పదవికి నైజీరియా బందేను ప్రతిపాదించగా ఆఫ్రికా యూనియన్ మద్దతు పలికింది. 2019 సెప్టెంబరు నుంచి ఐక్యరాజ్య సమితి సాధారణ సభ 74 వ సెషన్ ప్రారంభం కానుంది. అప్పటి నుంచి బందే అధ్యక్షుడిగా ఏడాది పాటు కొనసాగుతారు. ప్రస్తుతం మెరియా ఫెర్నాండా ఎస్పినోసా సాధారణ సభకు అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. బందే అభ్యర్థిత్వానికి భారత్ మద్దతు పలికింది.

### ఎస్‌డీజీ లింగసూచీలో భారత్ కు 95వ స్థానం




సుస్థిరాభివృద్ధి లక్ష్యాల లింగసూచీలో భారత్ కు 95వ స్థానం లభించింది. లింగసమానత్వం సాధించడానికి లక్ష్యంగా నిర్దేశించిన అంశాలలో ప్రగతిని పరిశీలించి ఈ ర్యాంకులను ఇచ్చారు.మొత్తం 129 దేశాలకు సంబంధించిన గణాంకాలను పరిగణనలోకి తీసుకుని ఇచ్చిన ఈ ర్యాంకింగ్‌లో భారత్ కు 95వ స్థానం లభించింది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలోని 14 నుంచి 17 అంశాలను పరిగణనలోకి తీసుకుని లింగసూచీని గణించడానికి 54 సూచీలను నిర్దేశించారు. వీటి ఆధారంగా ర్యాంకులను ఇచ్చారు. ఈ ర్యాంకింగ్‌లో డెన్మార్క్ 1,ఫిన్ లాండ్ 2, స్వీడన్ 3,నార్వే 4,నెదర్లాండ్ 5,స్లోవేనియా 6,జర్మనీ 7,కెనడా 8,ఐర్లాండ్ 9,ఆస్ట్రేలియా 10 వ స్థానంలో నిలిచాయి.సియర్రా లియోన్ 129, లైబీరియా 128, నైజీరియా 127, మాలీ 126వ స్థానంలో నిలిచాయి.భారత దేశ స్కోరు 56.2 ఉంది.

### 2018-19 పంటల ఉత్పత్తి గణాంకాలు

2018-19 సంవత్సరానికి సంబంధించిన 3వ ముందస్తు అంచనాల ప్రకారం పంటల ఉత్పత్తి గణాంకాలను 2019 జూన్ 6న భారత వ్యవసాయశాఖ విడుదల చేసింది. దీని ప్రకారం 2018-19లో మొత్తం ఆహారధాన్యాల ఉత్పత్తి 283 మిలియన్ల టన్నులు. గతేడాది కంటే ఇది 17 మిలియన్ల టన్నులు ఎక్కువ. 2018-19లో వరిధాన్యం ఉత్పత్తి 117 మిలియన్ల టన్నులుగా అంచనా వేశారు. 2017-18లో ఇది 112 మిలియన్ల టన్నులుగా ఉంది. గోధుమల ఉత్పత్తి 101 మిలియన్ల టన్నులుగా ఉంది. పప్పుధాన్యాల ఉత్పత్తి 23 మిలియన్ల టన్నులుగా అంచనావేశారు. నూనెగింజల ఉత్పత్తి 31.42 మిలియన్ల టన్నులుగా అంచనా. చెరకు ఉత్పత్తి 400 మిలియన్ల టన్నులుగా అంచనా వేశారు.

### కీలక వడ్డీరేట్లు తగ్గించిన ఆర్‌బీఐ




ఈ ఏడాదిలో వరుసగా మూడోసారి రిజర్వుబ్యాంకు కీలకరేట్లను తగ్గించింది. 2019 జూన్ 6న జరిగిన పరపతి విధాన కమిటీ సమావేశంలో రెపో, రివర్స్ రెపోరేట్లను తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. తాజా తగ్గింపుతో రెపో రేటు 5.75 శాతానికి, రివర్స్ రెపో రేటు 5.50 శాతానికి చేరింది. మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటు 6 శాతంగా నిర్ణయించారు. 2019-20 సంవత్సరానికి జీడీపీ వృద్ధిరేటు అంచనాలను 7 శాతానికి తగ్గించారు. రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాలను 3.1 శాతానికి పెంచారు. రుతుపవనాల గమనంలో అనిశ్చితి, ముడి చమురు ,ధర పెరగడం వంటి అంశాలతో ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని ఆర్‌బీఐ అంచనా వేసింది.

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

పురస్కారం

### సుందర్ పిచాయ్‌కు గ్లోబల్ లీడర్‌షిప్

గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, నాస్‌డాక్ అధ్యక్షుడు అడెనా ఫ్రీడ్‌మన్ 2019కి గాను గ్లోబర్ లీడర్‌షిప్ పురస్కారాలకు ఎంపికయ్యారు. 2007 నుంచి వాషింగ్టన్‌కు చెందిన యూఎస్-ఇండియా బిజినెస్ కౌన్సిల్ ఈ పురస్కారాలను అందిస్తోంది. వాషంగ్టన్‌లో జరిగే ఇండియా ఐడియాస్ సమ్మిట్‌లో ఈ పురస్కారాలను అందజేయనున్నారు.

### ప్రతిభా పాటిల్‌కు మెక్సికో పురస్కారం



భారత మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్‌కు మెక్సికో అత్యున్నత పురస్కారం ఆర్డెన్ మెక్సికానా మెక్సికానా డెల్ అగ్విలా అజ్టెకా లభించింది. విదేశీయులకు మెక్సికో ప్రభుత్వం అందించే అత్యున్నత పురస్కారం ఇది. 2019 జూన్ 1న పూణేలో జరిగిన కార్యక్రమంలో భారత్ లో మెక్సికో రాయబారి మెల్బా ప్రియా ఈ బహుమతిని ప్రతిభా పాటిల్‌కు అందించారు. భారత్ -మెక్సికో మధ్య దౌత్య సంబంధాల మెరుగు కోసం ప్రతిభ చేసిన కృషికిగానూ ఈ పురస్కారాన్ని అందించారు. భారత రాష్ట్రపతిగా ఉన్న సమయంలో ప్రతిభా పాటిల్ 2008లో మెక్సికోను సందర్శించారు. గతంలో ఈ పురస్కారాన్ని నెల్సన్ మండేలా, ఎలిజబెత్ రాణి , సర్వేపల్లి రాధాకృష్ణ, బిల్‌గేట్స్‌కు లభించింది.

### మళయాళ నటి శీలాకు జేసీ డేనియల్ అవార్డు

ప్రముఖ మళయాళ నటి శీలాకు జేసీ డేనియల్ అవార్డు లభించింది. మలయాళ సినీ పరిశ్రమకు అందించిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డుకు శీలాను ఎంపిక చేశారు. ఈ అవార్డు అందుకున్న రెండో మహిళ శీలానే 2005లో అరన్‌ముల పొన్నమ్మ ఈ అవార్డును అందుకుంది. కేరళ ప్రభుత్వం మలయాళ సినిమా పరిశ్రమకు అందించిన సేవలకు గాను అందించే అత్యుత్తమ అవార్డు ఇది. మలయాళ సినిమా పరిశ్రమలో మొదటి మూకీ సినిమాను తీసిన జేసీ డేనియల్ పేరు మీదుగా ఈ అవార్డును అందిస్తున్నారు. ఈ అవార్డు కింద 5 లక్షల రూపాయల నగదు, ప్రసంశా పత్రం, మెమొంటోను అందిస్తారు. 1960లో సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన శీలా పలు అవార్డులను సైతం సొంతం చేసుకున్నారు.

### ఢిల్లీ మెట్రో, బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

ఢిల్లీలో కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం మహిళల కోసం వినూత్న పథకాన్ని ప్రారంభించనుంది. ఇక నుంచి ఢిల్లీలో మెట్రో రైళ్లు, బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. రానున్న కొద్ది నెలల్లో ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. మహిళల భద్రతకు ప్రాధాన్యమిస్తూ ఈ పథకానికి ఆప్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఏడాదికి సుమారు 1400 కోట్ల రూపాయల ఖర్చుతో ఈ సౌకర్యాన్ని కల్పించనున్నారు. ప్రయాణ చార్జీలు అధికంగా ఉన్నాయంటూ పలుమార్లు మహిళలు సురక్షితం కాని రవాణా వాహనాలను ఆశ్రయిస్తుండటంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చింది.

### ప్రాదేశిక ఎన్నికల ఫలితాలు

తెలంగాణ ప్రాదేశిక ఎన్నికల్లో అధికార తెలంగాణ రాష్ట్రసమితి గరిష్ఠ స్థానాలను గెలుచుకుంది. ఎంపీటీసీల్లో 62 శాతం, జెడ్పీటీసీల్లో 83 శాతం స్థానాల్లో తెరాస విజయం సాధించింది. తెరాస 3556 ఎంపీటీసీ స్థానాల్లో విజయం సాధించగా, కాంగ్రెస్ 1377 స్థానాల్లో విజయం సాధించింది. జెడ్పీటీసీ స్థానాల్లో తెరాస 449, కాంగ్రెస్ 75, భారతీయ జనతా పార్టీ 8 స్థానాల్లో విజయం సాధించాయి.



# PRACTICE TEST - VERB

## FOR ALL COMPETITIVE EXAMS

1. ___________ is not a type of verb.
(a) Regular verbs
(b) Non- finite verbs (c) Dynamic verbs
(d) Reflexive verbs

2. **In which of the cases "Have" is used as a main verb**
(a) I have had my lunch
(b) I have a lot of money
(c) I have called her
(d) I have been reading English

3. ___________ **is not a regular verb**
(a) Eat (b) Walk (c) Like (d) Bend

4. ___________ **is an irregular verb**
(a) Work (b) Climb
(c) Wipe (d) Seek

5. ___________ **is a transitive verb**
(a) Sleep (b) Work (c) Kill (d) Lie

6. ___________ **is not a transitive verb**
(a) Win (b) Wake (c) Does (d) Make

7. ___________ **is not a primary helping verb**
(a) Was (b) Have (c) Does (d) May

8. ___________ **is not a main verb**
(a) Sing (b) Will (c) Cut (d) Write

9. **Which of the following is correct ?**
(a) They are liking her
(b) I am knowing him
(c) She is cooking
(d) He is remembering me

10. **Which of the following is not correct?**
(a) They are looking beautiful
(b) The dog is barking
(c) We are laughing (d) He is sleeping

11. ___________ **is a non progressive verb**
(a) Complain (b) Own
(c) Punish (d) Compile

12. ___________ **is a progressive verb.**
(a) Desire (b) Seem (c) climb (d) Hate

13. ___________ **is a finite verb**
(a) Has (b) Go (c) Walking (d) Killed

14. **Which of the following present participle is a verb**
(a) A rolling stone gathers no mass
(b) I admired the dancing girl
(c) They are playing well
(d) I have seen a crying baby

15. **Which of the following participle is an adjective?**
(a) Milk in a damaged can
(b) He was punished
(c) Biscuits are broken
(d) The letter is written by him.

16. **Find out the wrong statement.**
(a) Having deserted by her husband she committed suicide
(b) Having been deserted by her husband, she committed suicide
(c) Both are correct (d) neither is correct

17. **Find out the wrong statement.**
(a) We let him enter the room
(b) I make him pass the test
(c) you dare not to face her.
(d) she need not attend classes.

18. **Find out the wrong statement.**
(a) I would rather follow than lead
(b) I had rather go than stay
(c) you had better to apply for a bank loan
(d) she does nothing but speak ill of others

19. **Why has he ___________ to me?**
(a) Lie (b) Lay (c) Lain (d) Lied

20. **He ___________ this factory in 2000**
(a) Found (b) Founded (c) Find (d) Finds

**(21-30) Find out the correct statements.**

21. (a) Water has flown over the bridge
(b) he criminal was hung to death.
(c) They fell a big tree yesterday
(d) She lay in bed for a while

22. (a) She spended all the money
(b) He rose his voice against injustice
(c) We drinked milk an hour ago
(d) They hurt my feelings.

23. (a) we have rang the bell
(b) The girl clinged to her mother
(c) The snake crept in to the hole
(d) He leaved the room angrily

24. (a) The moon shined brightly
(b) They shot the birds
(c) He sticked the notice
(d) she sweeped the room

25. (a) He taught me Hindi
(b) she catched the ball
(c) she weeped bitterly
(d) They spatted on him.

26. (a) He seeked pleasure in money
(b) she spilled water.
(c) We slept peacefully
(d) There arised a dispute between them.

27. (a) He beated his wife yesterday
(b) A snake bit him yesterday.
(c) The boy breaked the window
(d) We closed that door.

28. (a) He felled in love
(b) He has showed me her house
(c) The ship sinked into the sea
(d) I don't know who stole money

29. (a) she hitted the boy
(b) she bursted in to tears
(c) He cut the tree yesterday
(d) They putted the book the tables

30. (a) she fed the baby with milk
(b) He lended me money
(c) He losted all his money
(d) She ringed me up yesterday

**(31-40) Find out the wrong sentence.**

31. (a) I agreed to marry her
(b) She aimed to become a doctor
(c) He attemped in killing his wife
(d) I don't bother to resign.

32. (a) I lay down on the bed for a few second
(b) The hen has laid an egg
(c) The PM laid the foundation stone
(d) He has laid down on the bed for a few seconds

33. (a) you dare n't to speak like that
(b) I can't make you learn English.
(c) I saw her go to college
(d) I heard her sing songs.

34. (a) I did my best in teaching her English.
(b) I made every effort to win her love .
(c) my mother advised me to live with confindence
(d) I felt my hands snake

35. (a) He insited combine on marrying her
(b) He was accused of killing his wife
(c) She is good at telling stories
(d) We are fond to tell stories

36. (a) I am charged with kidnapping a girl .
(b) They are fined for rash driving
(c) I am looking forward to meeting you
(d) I am very sorry to disturb you

37. (a) She appreciated my writing the book
(b) I avoid waiting for buses.
(c) He decided killing his wife
(d) I enjoy watching TV.

38. (a) He prevented us from entering the room
b)We prohibit them from using mobile phones
(c) There is no point in kirans searching for house
(d) Being a hot day we stayed in doors

39. (a) He would rather face than escaping
(b) He daren't steal money
(c) I advised him to do yoga
(d) they practised sincerely

40. (a) We are busy playing chess
(b) She was upsetted.
(c) They dicided to settle in Australia
(d) books give us knowledge

**(41-45) Change the following in to negative sentences.**

41. **She works hard.**
(a) she not works hard
(b) She doesn't works hard.
(c) she doesn't work hard
(d) She don't work hard

42. **They play cricket well.**
(a) They doesn't play cricket
(b) They don't plays cricket well
(c) They didn't play cricket well
(d) They don't play cricket well

43. **She published a novel last year.**
(a) She didn't publish a novel last year
(b) She didn't published a novel last year
(c) She hasn't published a novel last year
(d) She doesn't publish a novel last year

44. **I have lot of money.**
(a) I don't have a lot of money
(b) I have not a lot of money
(c) I have no a lot of money
(d) None of the above

45. **She has much patience.**
(a) She has no much patience
(b) She has not much patience
(c) she doesn't have much patience
(d) She doesn't has much patience.

**T. Sathaiah**

**ANSWERS**

| | | | | |
|---|---|---|---|---|
| 1) d | 10) a | 19) d | 28) d | 37) c |
| 2) b | 11) b | 20) b | 29) c | 38) d |
| 3) a | 12) c | 21) d | 30) a | 39) a |
| 4) d | 13) a | 22) d | 31) c | 40) b |
| 5) c | 14) c | 23) c | 32) d | 41) c |
| 6) b | 15) a | 24) b | 33) a | 42) d |
| 7) d | 16) b | 25) a | 34) a | 43) a |
| 8) b | 17) c | 26) c | 35) d | 44) a |
| 9) c | 18) c | 27) b | 36) d | 45) c |

# స్వయం ఉపాధి

# ప్లాస్టిక్ క్రేట్స్

గ్రామీణ ప్రాంతాల నుంచి పండ్లు, కూరగాయలు సమీప నగరాలకు, పట్టణాలకు రవాణా చేయడానికి వెదురు బుట్టలు, గంపలు ఉపయోగించేవారు. అదేవిధంగా పారిశ్రామిక ఉత్పత్తుల రవాణాకు తేలికైన చెక్క పెట్టెలను ఉపయోగించేవారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో నూతన ప్లాస్టిక్ పదార్థాల ఆవిర్భావంతో అధునాతన యంత్ర పరికరాలతో సులభంగా తయారు చేసే అవకాశం ఉన్న ప్లాస్టిక్ క్రేట్స్‌ను ఇప్పుడు విస్తృతంగా వినియోగిస్తున్నారు.





## ప్లాస్టిక్ క్రేట్స్ - రకాలు

వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా క్రేట్స్‌ను వివిధ రకాలుగా తయారు చేయవచ్చు. 1) పైభాగం తప్ప మిగిలిన అయిదు వైపులా పూర్తిగా క్లోజ్ చేసినవి. 2) కిందివైపు పూర్తిగా మూసి ఉంచి, నాలుగు వైపులా గ్రీల్ మాదిరిగా ఉండేవి. 3) అన్నివైపులా తడిక మాదిరిగా గ్రీల్‌గా చేసేవి 4) మూతతో కూడిన క్రేట్స్, మూత లేకుండా క్రేట్స్ 5) మడత పెట్టడానికి అనుకూలమైన క్రేట్స్. వీటి వల్ల వినియోగం లేని సమయంలో స్థలం ఆదా చేయవచ్చు. 6) శీతల పానీయాల సీసాలు ఒక దానికి మరొకటి తగిలి చెడిపోకుండా ఉండటానికి, గదులుగా ఏర్పాటుచేసి తయారుచేసిన క్రేట్స్ 7) ఒక వైపు తెరవడానికి వీలుగా ఉన్న క్రేట్స్ వంటి వివిధ రకాల క్రేట్స్‌ను తయారుచేసే అవకాశం ఉన్నది.

## పర్యావరణ అనుకూలం

ప్లాస్టిక్ క్రేట్స్ వినియోగాన్ని బట్టి రీసైకిల్ చేసిన ప్లాస్టిక్ పదార్థాలను వినియోగించి తయారుచేయవచ్చు. అదేవిధంగా కొంతకాలం వినియోగం తరవాత వృథాగా మారిన క్రేట్స్‌ను మరలా రీసైకిల్ చేసి, ఇతర ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీకి ముడి పదార్థంగా మార్చవచ్చు. అందువల్ల ఇవి పర్యావరణ అనుకూల ఉత్పత్తులుగా చెప్పవచ్చు.

## పెరుగుతున్న డిమాండ్

ప్లాస్టిక్ క్రేట్స్ వినియోగం వివిధ రంగాలకు విస్తరించడంతో నూతనంగా ఏర్పాటుచేసే పరిశ్రమలు, వివిధ ఇతర రంగాల్లో వినియోగం ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి. పాత క్రేట్స్ స్థానంలో కొత్త క్రేట్స్ వినియోగ డిమాండ్ కూడా ఉండటంతో ఏటా వీటికి డిమాండ్ పెరుగుతోంది. నాణ్యమైన క్రేట్స్ తయారీ సంస్థలకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. ఆటోమేటెడ్ ఇంజక్షన్ మౌల్డింగ్ మిషన్ (2.5 కేజి), స్క్రాప్ గ్రైండర్, కలర్ మిక్సర్, మౌల్డ్ లిఫ్టర్, తూనిక యంత్రాలు, మౌల్డ్‌లు, ఇతర అనుబంధ పరికరాలు.

## ముడి పదార్థాలు

వర్జిన్/ రీసైకిల్డ్ హెచ్‌డిపిఇ/పిపి, మాస్టర్ బ్యాచ్‌లు & రంగులు, ప్యాకింగ్ మెటీరియల్స్.



**మైనంపాటి శ్రీనివాసరావు**
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

### పరిశ్రమ వ్యయం

**ఉత్పత్తి సామర్థ్యం:** 2.5 కేజీల బరువు ఉండే మూడు లక్షల క్రేట్స్ సంవత్సరానికి

**వ్యయం:** రెండు కోట్లు

# అమెరికా రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను ఏమంటారు?

విజేత

For Feedback...
vijetha.nt@gmail.com

ఏకేఆర్ స్టడీ సర్కిల్
వికారాబాద్
తాండూరు

పోటీ పరీక్షల ప్రత్యేకం



**1. 1928లో ఎవరి అధ్యక్షతన గల కమిటీ భారతీయులకు అవసరమైన తొలి రాజ్యాంగాన్ని రూపొందించింది?**
1) బీఆర్ అంబేద్కర్ 2) మోతీలాల్ నెహ్రూ
3) సర్దార్ వల్లభాయ్ పటేల్
4) బాబూ రాజేంద్రప్రసాద్

**2. కిందివాటిలో సరికానిది?**
1) భారతీయులకు ఎలాంటి రాజ్యాంగం కావాలో 1931లో కరాచీలో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశం తీర్మానించింది
2) జాతీయ కాంగ్రెస్ కరాచీ సమావేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షత వహించారు
3) కేబినెట్ మిషన్ సిఫారసుతో రాజ్యాంగ సభకు ఎన్నికలు జరిగాయి
4) రాజ్యాంగ సభకు 1946, 47లో ఎన్నికలు జరిగాయి

**3. రాజ్యాంగ సభ ఎన్నికలకు సంబంధించి సరికానిది?**
1) ఎన్నికైన మొత్తం సభ్యులు- 389
2) బ్రిటిష్ పాలిత రాష్ర్టాల నుంచి ఎన్నికైన వారు- 292
3) కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఎన్నికైనవారు- 73
4) స్వదేశీ సంస్థానాల నుంచి ఎన్నికైనవారు- 93

**4. రాజ్యాంగ సభకు ఎన్నికైన వారికి సంబంధించి సరికానిది?**
1) భారత జాతీయ కాంగ్రెస్- 202
2) హిందూ మహాసభ- 36
3) ముస్లింలీగ్- 73
4) స్వతంత్ర అభ్యర్థులు- 7

**5. రాజ్యాంగ సభకు ఎన్నికైన మహిళల జాబితాలో లేనివారు?**
1) విజయలక్ష్మి పండిట్, సరోజినీ నాయుడు
2) హంసా మెహతా
3) మాగంటి అన్నపూర్ణ
4) దుర్గాబాయి దేశ్‌ముఖ్

**6. కింది వాటిలో సరికానిది?**
1) యూఎన్ఓ సాధారణ సభకు అధ్యక్షత వహించిన తొలి మహిళ- విజయలక్ష్మి పండిట్
2) భారత్‌లో తొలి మహిళా గవర్నర్- సరోజినీ నాయుడు
3) తొలి మహిళా ముఖ్యమంత్రి- సుచేత కృపలాని
4) తొలి మహిళా గవర్నర్- హంసా మెహతా

**7. కేంద్రప్రభుత్వంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేసిన తొలి మహిళ?**
1) రాజకుమారి అమృత్‌కౌర్ 2) పద్మజానాయుడు
3) హంసా మెహతా 4) సుష్మాస్వరాజ్

**8. రాజ్యాంగ సభకు ఎన్నికైన ఆంధ్రులలో లేనివారు?**
1) టంగుటూరి ప్రకాశం 2) నీలం సంజీవరెడ్డి
3) ఆచార్య ఎన్‌జీ రంగా 4) కేవీ రంగారెడ్డి

**9. కిందివాటిలో సరికానిది?**
1) ఆంధ్రరాష్ర్టానికి తొలి ముఖ్యమంత్రి- నీలం సంజీవరెడ్డి
2) ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి- నీలం సంజీవరెడ్డి
3) ఆంధ్రరాష్ర్టానికి తొలి ముఖ్యమంత్రి - టంగుటూరి ప్రకాశం
4) రాజ్యాంగసభకు ఎన్నికకాని ప్రముఖులు - గాంధీజీ, మహ్మద్ అలీ జిన్నా

**10. రాజ్యాంగ పరిషత్‌లో వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం వహించిన వారికి సంబంధించి సరికానిది?**
1) జాతీయ కాంగ్రెస్- జవహర్‌లాల్ నెహ్రూ, బాబూ రాజేంద్రప్రసాద్, వల్లభాయ్ పటేల్
2) మహిళలు- హంసా మెహతా
3) అల్ప సంఖ్యాక వర్గం- హెచ్‌సీ ముఖర్జీ
4) ముస్లింలు- మహమ్మద్ అలీ జిన్నా

**11. రాజ్యాంగ రచనకు జరిగిన ప్రయత్నాలకు సంబంధించి సరికానిది.**
1) రాజ్యాంగసభ జరిపిన సమావేశాలు- 11
2) రాజ్యాంగసభ ఏర్పాటు చేసిన కమిటీలు- 22
3) రాజ్యాంగ సభ జరిపిన సమావేశాలు- 16
4) రాజ్యాంగ రచనకు అయిన వ్యయం- 64 లక్షలు

**12. కిందివాటిలో సరికానిది.**
1) రాజ్యాంగ పరిషత్తు సలహాదారు- బెనెగల్ నరసింగరావు
2) రాజ్యాంగ పరిషత్‌కు కార్యనిర్వాహక అధ్యక్షుడు- బీఆర్ అంబేద్కర్
3) రాజ్యాంగ పరిషత్‌కు కార్యదర్శి- హెచ్‌వీఆర్ అయ్యంగార్
4) రాజ్యాంగ పరిషత్‌కు ముఖ్య లేఖకుడు - ఎన్‌సీ ముఖర్జీ

**13. రాజ్యాంగాన్ని ఇంగ్లిష్‌లో తన స్వహస్తాలతో రాసినవారు?**
1) ప్రేమ్ బిహారి నారాయణ్ రైజ్దా
2) బీఆర్ అంబేద్కర్
3) ఎన్ గోపాలస్వామి అయ్యంగార్
4) ఆర్నాల్డ్ టాయిన్‌బీ

**14. రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేసిన వివిధ కమిటీలు-వాటి అధ్యక్షులకు సంబంధించి సరికానిది?**
1) కేంద్ర రాజ్యాంగ కమిటీ - జవహర్‌లాల్ నెహ్రూ
2) రాజ్యాంగ సలహా సంఘం - వల్లభాయ్ పటేల్
3) రాజ్యాంగ ముసాయిదా కమిటీ - బీఆర్ అంబేద్కర్
4) నియమావళి కమిటీ - భోగరాజు పట్టాభి సీతారామయ్య

**15. రాజ్యాంగ రచన కోసం బీఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగ రచన కమిటీని రాజ్యాంగ పరిషత్ ఎప్పుడు ఏర్పాటు చేసింది?**
1) 1948, ఆగస్టు 29 2) 1947, ఆగస్టు 29
3) 1949, ఆగస్టు 29 4) 1948, సెప్టెంబర్ 29

**16. బీఆర్ అంబేద్కర్ నాయకత్వంలో ఏర్పడిన రాజ్యాంగ ముసాయిదా కమిటీలో లేని సభ్యుడు?**
1) ఎన్ గోపాలస్వామి అయ్యంగార్ 2) కేఎం మున్షి
3) ఏ కృష్ణస్వామి అయ్యర్ 4) కేటీ షా

**17. బీఆర్ అంబేద్కర్ నాయకత్వంలో ఏర్పడిన రాజ్యాంగ ముసాయిదా కమిటీ రూపొందించిన ముసాయిదా రాజ్యాంగానికి సంబంధించి సరికానిది?**
1) 1948, నవంబర్ 4న ముసాయిదా రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభలో ప్రవేశపెట్టారు
2) ముసాయిదా రాజ్యాంగంలోని ఆర్టికల్- 315
3) ముసాయిదా రాజ్యాంగంలోని భాగాలు- 12
4) ముసాయిదా రాజ్యాంగంలోని షెడ్యూళ్లు- 8

**18. రాజ్యాంగ పరిషత్‌కు సంబంధించి కిందివాటిలో సరికానిది?**
1) రాజ్యాంగ పరిషత్ తొలి సమావేశం 1946, డిసెంబర్ 9న జరిగింది
2) రాజ్యాంగ పరిషత్ తొలి సమావేశానికి తాత్కాలిక అధ్యక్షుడు డా. సచ్చిదానంద సిన్హా
3) రాజ్యాంగ పరిషత్‌కు శాశ్వత అధ్యక్షుడిగా బాబు రాజేంద్ర ప్రసాద్ ఎన్నికయ్యారు
4) రాజ్యాంగ పరిషత్ ఉపాధ్యక్షుడు- టీటీ కృష్ణమాచారి

**19. చారిత్రక లక్ష్యాలు, ఆశయాల తీర్మానానికి సంబంధించి సరికానిది?**
1) 1946, డిసెంబర్ 13న రాజ్యాంగ పరిషత్‌లో ప్రవేశపెట్టారు
2) బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగపరిషత్‌లో ప్రవేశపెట్టారు
3) దీన్ని జవహర్‌లాల్ నెహ్రూ రాజ్యాంగ పరిషత్‌లో ప్రవేశపెట్టారు
4) రాజ్యాంగ పరిషత్ 1947, జనవరి 22న ఆమోదించింది

**20. రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఎప్పుడు ఆమోదించింది?**
1) 1949, నవంబర్ 26 2) 1950, జనవరి 26
3) 1949, జనవరి 26 4) 1950, నవంబర్ 26

**21. రాజ్యాంగ పరిషత్ చివరి సమావేశానికి సంబంధించి సరికానిది?**
1) 1950, జనవరి 24న జరిగింది
2) జాతీయ గీతంగా జనగణమన, జాతీయ గేయంగా వందేమాతరం ఎంపిక
3) దేశ తొలి రాష్ట్రపతిగా బాబు రాజేంద్రప్రసాద్ ఎన్నిక
4) గణతంత్ర దేశంగా అవతరణ

**22. 1950, జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చిన రాజ్యాంగంలోని అంశాలకు సంబంధించి సరికానిది?**
1) ఆర్టికల్లు- 395 2) షెడ్యూళ్లు- 12
3) షెడ్యూళ్లు- 8 4) భాగాలు- 22

**23. అంబేద్కర్ బృందం రూపొందించిన రాజ్యాంగం భారత ప్రభుత్వం చట్టం-1935కి జిరాక్స్ అని ఎవరు అభివర్ణించారు?**
1) మౌలానా హస్రత్ మోహాని
2) ప్రామథోరంజన్ ఠాగూర్
3) గ్రాన్‌విల్ ఆస్టిన్ 4) ఐవర్ జెన్నింగ్స్

**24. రాజ్యాంగంపై గల వ్యాఖ్యానాలు, వ్యాఖ్యాతలకు సంబంధించి సరికానిది?**
1) అర్ధ సమాఖ్య- కేసీ వేర్
2) న్యాయవాదుల స్వర్గం- ఐవర్ జెన్నింగ్స్
3) ఐరావతం వంటిది- హెచ్‌వీ కామత్
4) అందమైన అతుకుల బొంత- డీఎన్ బెనర్జీ

**25. రాజ్యాంగ నిర్మాతలు బ్రిటన్ నుంచి గ్రహించిన అంశాలకు సంబంధించి సరికానిది?**
1) పార్లమెంటరీ విధానం 2) సమన్యాయ పాలన
3) గణతంత్ర భావన
4) స్పీకర్, డిప్యూటీ స్పీకర్ వ్యవస్థలు

**26. రాజ్యాంగ నిర్మాతలు అమెరికా నుంచి గ్రహించిన అంశాలకు సంబంధించి సరికానిది?**
1) రాజ్యాంగ ప్రవేశిక 2) ప్రాథమిక హక్కులు
3) అటార్నీ జనరల్ వ్యవస్థ
4) రాష్ట్రపతిని తొలగించే మహాభియోగ తీర్మానం

**27. రాజ్యాంగ నిర్మాతలు ఐర్లాండ్ నుంచి గ్రహించిన అంశాలకు సంబంధించి సరికానిది?**
1) అంతర్‌రాష్ట్ర వర్తక వాణిజ్యం
2) రాష్ట్రపతి ఎన్నిక విధానం
3) ఆదేశిక సూత్రాలు
4) రాజ్యసభకు 12 మంది సభ్యులను నామినేట్ చేసే విధానం

**28. రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియా నుంచి గ్రహించిన అంశాలకు సంబంధించి సరికానిది?**
1) ఉమ్మడి జాబితా
2) పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశం
3) రాజ్యాంగ సవరణ విధానం
4) అంతర్‌రాష్ట్ర వర్తక వాణిజ్యం

**29. రాజ్యాంగ నిర్మాతలు ఫ్రాన్స్ నుంచి గ్రహించిన అంశాలకు సంబంధించి సరికానిది?**
1) గణతంత్ర 2) రాజ్యాంగ సవరణ విధానం
3) ప్రొటెం స్పీకర్ వ్యవస్థ
4) స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం

**30. రాజ్యాంగ నిర్మాతలు కెనడా రాజ్యాంగం నుంచి గ్రహించిన అంశాలకు సంబంధించి సరికానిది?**
1) అత్యవసర పరిస్థితి అధికారాలు
2) బలమైన కేంద్ర ప్రభుత్వం
3) రాష్ట్రపతితో గవర్నర్ల నియామకం
4) అవశిష్ట అధికారాలు కేంద్రానికి లభించడం

**31. రాజ్యాంగ ప్రవేశికకు సంబంధించి సరికానిది?**
1) రాజ్యాంగం ప్రవేశికతో ప్రారంభమవుతుంది
2) ప్రవేశిక భారత ప్రజలమైన మేము అనే పదాలతో మొదలవుతుంది
3) ప్రవేశికను సవరించే వీల్లేదు
4) ప్రవేశిక రాజ్యాంగానికి మూలతత్వం, ఉపోద్ఘాతం వంటిది

**32. ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం అని ఏ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు పేర్కొంది?**
1) కేశవానంద భారతి కేసు 2) బెరుబారి కేసు
3) గోలక్‌నాథ్ కేసు 4) మినర్వామిల్స్ కేసు

**33. రాజ్యాంగ ప్రవేశికలోని పదాల వరుస క్రమాన్ని గుర్తించండి.**
1) సర్వసత్తాక, సామ్యవాద, ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర
2) సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర
3) సర్వసత్తాక, సామ్యవాద, ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర
4) సర్వసత్తాక, సామ్యవాద, గణతంత్ర, ప్రజాస్వామ్య, లౌకిక

**34. ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగ ప్రవేశికను సవరించి చేర్చిన పదాల సముదాయంలో లేనిది?**
1) సామ్యవాద 2) లౌకిక 3) సర్వసత్తాక 4) సమగ్రత

**35. కిందివాటిలో సరికానిది?**
1) 1947, ఆగస్టు 15న భారత్ సర్వసత్తాక రాజ్యంగా అవతరించింది
2) 1950, జనవరి 26న గణతంత్ర రాజ్యంగా అవతరించింది
3) మత ప్రమేయంలేని దాన్ని లౌకిక రాజ్యం అంటారు
4) భారత్ మత రహిత లౌకిక రాజ్యం

**36. కిందివాటిలో లౌకిక రాజ్య లక్షణాల్లో లేనిది?**
1) ప్రభుత్వం దృష్టిలో అన్ని మతాలు సమానమే
2) మత ప్రాతిపదిక ప్రభుత్వాలు ఏర్పడవు
3) అధిక సంఖ్యాక మతస్తుల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఉంటుంది
4) ప్రభుత్వ విద్యా సంస్థల్లో మత బోధన నిషేధం

**37. దేశంలోని వివిధ మతస్తుల సంఖ్యకు సంబంధించి సరికానిది?**
1) హిందువులు- 80 శాతం 2) బౌద్ధులు- 4 శాతం
3) ముస్లింలు- 13 శాతం 4) క్రైస్తవులు- 2 శాతం

**38. 'ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల యొక్క సంక్షేమం కోసం పని చేసేది ప్రజాస్వామ్యం' అని పేర్కొన్నవారు?**
1) అరిస్టాటిల్ 2) అబ్రహం లింకన్
3) బీఆర్ అంబేద్కర్ 4) జవహర్ లాల్ నెహ్రూ

**39. కిందివాటిలో సరికానిది?**
1) ప్రజాస్వామ్యంలో అధికారానికి మూలం ప్రజలు
2) ప్రజాస్వామ్యంలో పాలకులు, పాలితులు ప్రజలే
3) ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం చైనా
4) ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్

**40. కిందివాటిలో సరికానిది?**
1) మొదటి లోక్‌సభ ఎన్నికల నాటికి మన దేశంలో ఓటర్లు 17.32 కోట్లు
2) 16వ లోక్‌సభ ఎన్నికల నాటికి దేశంలో ఓటర్లు 83 కోట్లు
3) రాజ్యాధినేత నిర్ణీత పదవీకాలానికి ఎన్నికైతే 'గణతంత్ర'గా పేర్కొంటారు
4) భారత రాజ్యాంగం గుర్తించిన భాషల సంఖ్య 22

**41. ప్రాథమిక హక్కులకు సంబంధించి సరికానిది?**
1) 1215లో ఇంగ్లండ్ రాజు జాన్ ఎడ్వర్డ్-1 తన దేశ ప్రజలకు కొన్ని హక్కులను ప్రకటించాడు. దీన్ని మ్యాగ్నాకార్టా అంటారు
2) అమెరికా రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను బిల్ ఆఫ్ రైట్స్‌గా పేర్కొన్నారు
3) 1925, డిసెంబర్ 10న నానాజాతి సమితి విశ్వ మానవ హక్కుల ప్రకటనను వెలువరించింది
4) 1948, డిసెంబర్ 10న యూఎన్ఓ విశ్వమానవ హక్కుల ప్రకటన వెలువరించింది

జవాబులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1-2 | 2-4 | 3-3 | 4-2 | 5-3 | 6-4 |
| 7-1 | 8-4 | 9-1 | 10-4 | 11-3 | 12-2 |
| 13-1 | 14-4 | 15-2 | 16-4 | 17-3 | 18-4 |
| 19-2 | 20-1 | 21-4 | 22-2 | 23-1 | 24-4 |
| 25-3 | 26-3 | 27-1 | 28-3 | 29-2 | 30-1 |
| 31-3 | 32-1 | 33-2 | 34-3 | 35-4 | 36-3 |
| 37-2 | 38-2 | 39-3 | 40-4 | 41-3 | |

# ఇటీవల ఏ దేశంలో కరెన్సీ నోట్లను రద్దు చేశారు?

# విజేత

For Feedback...
vijetha.nt@gmail.com

**వేముల సైదులు**
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్



## కరెంట్ అఫైర్స్ & జీకే

1. ఈ ఏడాది డిసెంబర్‌లో ఎన్నో అంతర్జాతీయ పర్యావరణ సమావేశాలను శాంటియాగోలో నిర్వహించనున్నారు?
   1) 24 2) 25 3) 26 4) 27
2. ఈ ఏడాది ఆగస్టు 25 నుంచి 27 వరకు ఫ్రాన్స్‌లో జరుగనున్న సమావేశాలు?
   1) జీ-4 దేశాల సమావేశాలు
   2) జీ-5 దేశాల సమావేశాలు
   3) జీ-7 దేశాల సమావేశాలు
   4) జీ-20 దేశాల సమావేశాలు
3. కామన్వెల్త్ సంస్థకు ఏ దేశం అధ్యక్షత వహిస్తున్నది?
   1) రువాండా 2) మాల్దా
   3) ఇంగ్లండ్ 4) ఇండియా
4. ఈ ఏడాది జూన్ 23, 24 తేదీల్లో థాయిలాండ్‌లో ఎన్నో ఆసియాన్ ప్రతినిధుల సమావేశం నిర్వహించనున్నారు?
   1) 34 2) 35 3) 36 4) 37
5. ఈ ఏడాది జూన్ 14, 15 తేదీల్లో అజర్‌బైజాన్ రాజధాని బాకులో 18వ నామ్ సమావేశాలు జరుగనున్నాయి. భారత్‌లో ఈ సమావేశాలను ఎన్నిసార్లు నిర్వహించారు?
   1) 1 2) 2 3) 3 4) 4
6. ఏ రెండు దేశాల మధ్య సోయాబీన్స్ గురించి యుద్ధం జరుగుతున్నది?
   1) భారత్-అమెరికా 2) అమెరికా- చైనా
   3) చైనా-పాకిస్థాన్ 4) భారత్-పాకిస్థాన్
7. భారత వాతావరణ విభాగం అధిపతి ఎవరు?
   1) రవికిరణ్ 2) జాన్సన్ డి
   3) మృత్యుంజయ 4) అర్జున్‌రావు
8. ప్రపంచంలో స్త్రీ, పురుష సమానత్వంలో భారత్ 95వ స్థానంలో ఉన్నది. మొదటి స్థానంలో ఉన్న దేశం ఏది?
   1) ఫిన్లాండ్ 2) డెన్మార్క్
   3) నెదర్లాండ్ 4) ఏదీకాదు
9. ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచకప్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఎన్ని జట్లు పాల్గొంటున్నాయి?
   1) 10 2) 11 3) 12 4) 14
10. నాలుగు దేశాల అండర్-21 హాకీ టైటిల్ విజేత భారత్. రన్నరప్ జట్టు ఏది?
    1) నెదర్లాండ్ 2) ఐర్లాండ్
    3) ఫ్రాన్స్ 4) చైనా
11. సుబ్రమణ్యం శ్రీరామ్ ఏ రాష్ట్ర అడ్వకేట్ జనరల్?
    1) తమిళనాడు 2) తెలంగాణ
    3) ఆంధ్రప్రదేశ్ 4) ఒడిశా
12. ప్రస్తుతం తెలంగాణలో ఉన్న ZPTC స్థానాల సంఖ్య ఎంత?
    1) 438 2) 638 3) 538 4) 738
13. ప్రస్తుతం తెలంగాణలో ఉన్న MPTC స్థానాల సంఖ్య?
    1) 5,817 2) 5,738
    3) 6,738 4) 6,938
14. ఏ ఏడాది డిసెంబర్‌లో నాటో సంస్థ ప్రతినిధుల సమావేశం లండన్‌లో నిర్వహించనున్నారు. ప్రస్తుతం నాటోలో సభ్యదేశాల సంఖ్య?
    1) 29 2) 28 3) 27 4) 26
15. 1997లో ఏర్పడిన బిమ్స్‌టెక్ సంస్థ సమావేశాలు ఇప్పటి వరకు ఎక్కడ జరుగలేదు?



    1) భారత్ 2) థాయిలాండ్
    3) నేపాల్ 4) బంగ్లాదేశ్
16. 2009లో ఏర్పడిన బ్రిక్స్ సంస్థలో సభ్యత్వాన్ని దక్షిణాఫ్రికా ఎప్పుడు స్వీకరించింది?
    1) 2009 2) 2010 3) 2011 4) 2012
17. సార్క్ ఎన్నో సమావేశాలను ఈ ఏడాది కొలంబోలో నిర్వహించనున్నారు?
    1) 21 2) 22 3) 20 4) 19
18. జూన్ 5ను అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవంగా ఏ ఏడాదిలో గుర్తించారు?
    1) 1971 2) 1973 3) 1972 4) 1976
19. 53 ఏండ్లు విప్రో సంస్థ చైర్మన్‌గా ఉన్న అజీమ్ ప్రేమ్‌జీ పదవి నుంచి వైదొలగనున్నారు. విప్రో తదుపరి చైర్మన్ ఎవరు?
    1) అనుషిద్ ప్రేమ్ 2) రిషద్ ప్రేమ్‌జీ
    3) జాన్సన్ రిష్ 4) ఎవరూకాదు
20. జూన్ 13, 14 తేదీల్లో షాంఘై కోఆపరేషన్ సమావేశాలు జరుగనున్నాయి. ఈ సంస్థను ఏ సంవత్సరంలో స్థాపించారు?
    1) 2002 2) 2001 3) 2003 4) 2004
21. ఈ ఏడాది జూన్ 6న థాయిలాండ్ దేశానికి తొలి పౌర ప్రధానిగా ప్రయత్ చాన్ ఓచా ఎన్నికయ్యారు. ఆయన ఏ పార్టీకి చెందినవారు?
    1) డెమోక్రటిక్ 2) రిపబ్లికన్
    3) జుంటా పార్టీ 4) సోషల్ డెమోక్రటిక్
22. ఈ ఏడాది జూన్, 6న ఏ దేశంలో కరెన్సీ నోట్లను రద్దు చేశారు?
    1) టాంజానియా 2) కెనడా
    3) కెన్యా 4) చిలీ
23. గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్‌తోపాటు గ్లోబల్ లీడర్‌షిప్ అవార్డుకు ఎంపికైనది ఎవరు?
    1) హిల్లరీ క్లింటన్ 2) కరోలినా వోజ్నియాకి
    3) ఆడెనా ఫ్రైడ్‌మాన్ 4) ప్రమీలా హిక్స్
24. సముద్రపు ఉపరితలం నుంచి రోదసిలోకి లాంగ్‌మార్చ్-11 రాకెట్‌ను చైనా ప్రయోగించింది. ఈ రాకెట్‌తో తొలిసారి రోదసిలోకి ప్రయాణాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
    1) 2016 2) 2017 3) 2015 4) 2014
25. ఏ దేశం సాయంతో సౌదీ అరేబియాలో అణువిద్యుత్ కేంద్రాలను నిర్మిస్తున్నారు?
    1) జపాన్ 2) ఫ్రాన్స్
    3) రష్యా 4) అమెరికా
26. ఈ ఏడాది జూన్ 8న ఫకుహోకా నగరంలో జరిగిన జీ-20 దేశాల ఆర్థికమంత్రులు, సెంట్రల్ బ్యాంకు గవర్నర్ల సమావేశంలో భారత ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. ఫకుహోకా నగరం ఏ దేశంలో ఉన్నది?
    1) చైనా 2) థాయిలాండ్
    3) జపాన్ 4) జర్మనీ
27. దేశంలో వంట కోసం పూర్తిగా సోలార్ విద్యుత్‌పై ఆధారపడిన తొలి గ్రామం బాన్సా. ఇది ఏ రాష్ట్రంలో ఉన్నది?
    1) మధ్యప్రదేశ్ 2) ఉత్తరప్రదేశ్
    3) మహారాష్ట్ర 4) కర్ణాటక
28. జీడీ కృష్ణమోహన్ ఏ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యారు?
    1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
    3) తెలంగాణ 4) మహారాష్ట్ర
29. ఇటీవల వార్తల్లోకి వస్తున్న ప్రశాంత్ కిశోర్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
    1) బీహార్ 2) ఉత్తరప్రదేశ్
    3) ఢిల్లీ 4) మధ్యప్రదేశ్
30. 2050 నాటికి ఉష్ణోగ్రతలు ఎన్ని డిగ్రీలు పెరుగనున్నాయి?
    1) 3 2) 4 3) 5 4) 2
31. ఎంఎస్ ధోనికి ఏ సంవత్సరంలో లెఫ్టినెంట్ కల్నల్ హోదా లభించింది?
    1) 2011 2) 2010 3) 2012 4) 2019
32. నీతి ఆయోగ్ సంస్థలో సభ్యులుగా ఇటీవల నియమితులైనవారు?
    1) వీకే సారస్వత్ 2) రమేశ్‌చంద్
    3) డాక్టర్ వీకే పాల్ 4) పై అందరూ
33. కింది కేంద్ర మంత్రుల్లో నీతి ఆయోగ్ సంస్థలో సభ్యులు కానిది ఎవరు?
    1) రాజ్‌నాథ్ సింగ్ 2) అమిత్‌షా
    3) నిర్మలా సీతారామన్ 4) హర్షవర్ధన్
34. రాహుల్‌గాంధీ వయనాడ్ నియోజకవర్గం నుంచి లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఆ నియోజకవర్గం ఏ రాష్ట్రంలో ఉన్నది?
    1) మధ్యప్రదేశ్ 2) కేరళ
    3) తమిళనాడు 4) ఉత్తరప్రదేశ్
35. ఇటీవల అదృశ్యమైన భారత వాయుసేన విమానం?
    1) AN-32 2) AN-33
    3) AN-34 4) AN-36
36. కింది వాటిలో బిమ్స్‌టెక్‌లో సభ్యత్వం లేని దేశం ఏది?
    1) పాకిస్థాన్ 2) శ్రీలంక
    3) నేపాల్ 4) థాయిలాండ్
37. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా తమ్మినేని వీరభద్రం ఎన్నికయ్యారు. ఆయన ఏ జిల్లాకు చెందినవారు?
    1) విజయనగరం 2) శ్రీకాకుళం
    3) తూర్పుగోదావరి 4) చిత్తూరు
38. ఏ రాష్ట్రంలో 2018, డిసెంబర్ 19 నుంచి రాష్ట్రపతి పాలన అమల్లో ఉన్నది?
    1) సిక్కిం 2) జమ్ముకశ్మీర్
    3) మిజోరం 4) నాగాలాండ్
39. కేంద్ర మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రి ఎవరు?
    1) రీతా బహుగుణ 2) ప్రకాశ్ జవదేకర్
    3) రమేష్ పోఖ్రియాల్ 4) సంతోష్ గాంగ్వర్
40. 2019 ఏడాదికిగాను భారత్ ఏ సూచికలో 95వ స్థానంలో ఉన్నది?
    1) మానవ అభివృద్ధి 2) స్త్రీ, పురుష సమానత్వం
    3) సుస్థిర అభివృద్ధి 4) శాంతి సూచిక
41. ఖతార్ రాజధాని దోహాలో 2022లో ఎన్నో ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు?
    1) 21 2) 22 3) 23 4) 24
42. ప్రస్తుతం మోదీ క్యాబినెట్‌లో మంత్రుల సంఖ్య ఎంత?
    1) 56 2) 57 3) 58 4) 59
43. అరుణ్ మురుగస్వామి కమిషన్ ఏ రాష్ట్రానికి సంబంధించినది?
    1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
    3) తమిళనాడు 4) మధ్యప్రదేశ్



44. ‘ది లివింగ్ హిస్టరీ’ నవల రచయిత ఎవరు?
    1) బిల్ క్లింటన్ 2) ఒబామా
    3) హిల్లరీ క్లింటన్ 4) ట్రంప్
45. 17వ లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించిన ప్రాంతీయ పార్టీ ఏది?
    1) డీఎంకే 2) తృణమూల్ కాంగ్రెస్
    3) వైఎస్‌ఆర్ కాంగ్రెస్ 4) శివసేన
46. కింది వాటిలో సార్క్‌లో సభ్యత్వం లేని దేశం ఏది?
    1) నేపాల్ 2) భూటాన్
    3) మాల్దీవులు 4) బర్మా

### జవాబులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1-2 | 2-3 | 3-3 | 4-1 | 5-1 | 6-2 |
| 7-3 | 8-2 | 9-1 | 10-1 | 11-3 | 12-1 |
| 13-1 | 14-1 | 15-4 | 16-2 | 17-3 | 18-3 |
| 19-2 | 20-2 | 21-3 | 22-3 | 23-3 | 24-3 |
| 25-4 | 26-3 | 27-2 | 28-1 | 29-1 | 30-1 |
| 31-1 | 32-4 | 33-4 | 34-2 | 35-1 | 36-1 |
| 37-2 | 38-2 | 39-3 | 40-2 | 41-2 | 42-3 |
| 43-3 | 44-3 | 45-1 | 46-4 | | |

## Scholarships

| | |
|---|---|
| **Category:** | **Merit-Based** |
| **Scholarship:** | **Tel Aviv University Summer Program Scholarship 2019, Israel** |
| **Description:** | Tel Aviv University (TAU), in Israel has announced its summer programs in Smart Cities, Food Safety and Security. |
| **Eligibility:** | The applications are open for candidates pursuing under-graduation and post-graduation, having minimum 80% in their previous examination. |
| **Prizes & Rewards:** | Partial scholarship of up to 65% is given on the total cost of tuition, dormitory and medical insurance. |
| **Last Date to Apply:** | June 15, 2019 |
| **Application:** | Online applications only. |
| **Short Source URL:** | **http://www.b4s.in/namasthe/TAU7** |

**Courtesy: www.buddy4study.com**

# Many people use "hurry burry". Is it correct???



GSRK Babu Rao

***Don't do things hurly burly.***

Many people use "hurry burry". It is not correct.
Hurly burly means "commotion, tumult" [హడావిడిగా, గందరగోళంగా]
It is an alteration of phrase ***hurling and burling.***

## IDIOMS

Idioms అంటే జాతీయాలని చెప్పవచ్చు. Englishలో పదాల్ని ఒక క్రమంలో పెడితే ఒక అర్థం వస్తుంది. దాన్నే idiom అంటాము. Idiomsకి చాలా వరకు origin (పుట్టుక) ఉంటుంది. కానీ చాలామంది తాము idiomsని వాడుతున్నామని తెలియకుండానే వాటిని వాడుతారు. చాలా సార్లు ఎలా వాడుకలోకి వచ్చాయో తెలియకుండానే వాడుతారు. Idioms భాషలో అంతర్లీన భాగం. Idioms అంటే సామెతలు కాదు. ఒక idiom గ్రామర్ ప్రకారం ఉండొచ్చు, ఉండకపోవచ్చు.

దాదాపు అన్ని పోటీ పరీక్షల్లోనూ idiomsకు సంబంధించిన ప్రశ్నలు అడుగుతారు. కాబట్టి, ఈ శీర్షికలో వాటి గురించి కూడా తెలుసుకుందాం.

***Examples:***

- **In the air:** uncertain.
  Names to be included in the Cabinet are in the air.
- **On all fours:** He moved on all fours అంటే మోకాళ్ల, చేతుల మీద పాకాడనీ అర్థం.
- **The apple of one's eye:** something very precious to one (చాలా ఇష్టమైన)
  ***Eg.*** Normally grand children will be the apple of the eye for grand parents.
- **Bag and baggage:** with all portable belongings (తట్టా బుట్టతో) There is a similar idiom. But it originated from farming: **Lock, stock,** and **barrel**. Barrel for wine. Stock = hay (ఎండు గడ్డి), Lock = (తాళం కప్ప) He moved lock, stock and barrel.
- **Beat about the bush:** avoid to say directly (తిప్పి తిప్పి చెప్పడం)
  ***Eg.*** Why do you beat about the bush. Say that directly.
- **Bed of roses:** a comfortable living. (సుఖమైన జీవితం)
  ***Eg.*** A high position is not bed of roses.
- **Birds of passage:** A person who is consistently moving without a settled home. (వలస పక్షులు)
  **Eg.** Software professionals are a kind of birds of passage. (అంటే క్రమం తప్పకుండా ఊళ్లు మారుతుంటారు)

## IF > < IN CASE

- Do not mix up **'if'** with **'in case'**. ఈ రెండిటిని తెలుగులో దాదాపు ఒకలాగే వాడతాం.
- **If is a condition.** అంటే, ఇది జరిగితే, అది జరుగుతుంది
  **Eg.** If it rains, I will take the umbrella.
  వాన కురవకపోతే, తీసుకెళ్లను.
- **In case** is used to talk about a precaution against a later possible problem.[భవిష్యత్తులో జరగబోయే/వచ్చే సమస్యను ఎదుర్కోవడానికి in case వాడతాం]
- It is used in <u>Simple Present Tense, Simple Past Tense and Future time expression.</u>
- Take an umbrella with you in case it rains. [వాన వస్తున్నా లేకపోయినా గొడుగు తీసుకెళ్లు. ఒక వేళ వర్షం వస్తే నీకు కష్టమవుతుంది.]
- We hired a generator in case there was a power cut.[పవర్ సమస్య ఉంటుందేమో అని, ఒక జనరేటర్‌ను అద్దెకు తీసుకున్నాం.]
- Watch out while you drive behind RTC buses in case someone should pop out of them. [RTC బస్సుల వెనుక డ్రైవ్ చేసేటప్పుడు, వాటిలోంచి అకస్మాత్తుగా దూకే వాళ్ల గురించి జాగ్రత్త పడు.]
- Let's buy some sweets, if our son-in-law comes.
  (*We will buy if only the son-in-law comes. If he doesn't we wouldn't.*)
  ఆయన వస్తే కొందాం లేకపోతే వద్దు.
- Let's buy some sweets in case our son-in-law comes.
  (*Whether son-in-law comes or not we will buy some and keep them.*)
  ఆయన వచ్చినా రాకపోయినా కొనేసి పెడదాం. వస్తే సరే, లేకపోతే మనమే తిందాం.

***Fill the blanks with If / In case***

1. I will take your address ____I visit Delhi.
2. He agreed to change the party ____ his son is given an MLA ticket.
3. You should always carry an extra pen to the examination ____ the first one fails.
4. Let's charge the mobile fully ____ we don't get the charging facility on the train.
5. While walking in the farm, it is always better to keep a stick in hand ___ there is a lurking (hiding) snake.

***Answers***

**1)** in case **2)** if **3)** in case
**4)** in case **5)** in case




## AMBIGUOUS SENTENCE



**He fed her cat food.**

What does this mean? This five-worded sentence can be interpreted in two ways.

**This?** **OR** **That?**





a) అతను పిల్లికి ఆహారం తినిపించాడు.
b) అతను ఆమెకు పిల్లి ఆహారం తినిపించాడు.
సందర్భాన్ని బట్టి మనం ఈ రెండిటిలో ఏది అన్వయిస్తుందో చూసుకోవాలి.

## SPELLINGS

- **assassination:** politically motivated murder. Two times 'ss' వస్తుందని గుర్తు పెట్టుకోవాలి
- **chauffeur:** a professional driver of a car, who gives service. Pronunciation - shaffe(r silent) Fr word [షొఫ(ర్) r silent]. Anybody who drives a car is a driver.
- **mischievous:** causing trouble to others (కొంటె) ievous దగ్గర తప్పు చేస్తారు
- **pneumonia:** a kind of lung infection. ఇందులో "p" silent. (న్యూమోనియా)
- **hierarchy:** [వారసత్వం] కొంతమంది heir / hair కూడా రాస్తారు. అవి తప్పు [హైయరార్కీ]

## STILL SOME MORE REDUNDANCIES

- **empty space:** Space itself is empty. Why put an adjective?
- **end result:** result is always at the end. Why again end? If you wish, you could say final result.
- **completely full:** Full is full. There is no incomplete full. Say either 'full' or 'complete'
- **exactly same:** Same is exact. Why exactly? Otherwise say just 'sexact'.
- **cancel out:** Cancel means 'tick out' or 'remove'. Why 'cancel' and 'out' in one breath. You could say 'remove' or 'tick out'.
- **very unique:** Unique is only one [ఏకైక]. It does not need any intensifier [గాఢతను /తీవ్రతను పెంచేది].

# గందరగోళానికి గురిచేసే పదాలు



## (Words Often Confused)

### moral > < morale

- A **moral** is the lesson learnt from an incident or a story. **Moral**, if used as an adjective, means ethical [నీతిగల].
- **Morale** means mental or emotional state (మానసిక స్థితి]
  **Eg.** With the crushing defeat, the <u>morale</u> of TDP party workers is very low.

### alter > < altar

- alter = to make changes [మార్పు చేయు] ;
- altar = a place of offering [బలిపీఠం]
  **Eg.** During ceremonies, people place food on the <u>altar.</u>

### advise > < advice

- There is not much difference between the two. Advise is a **verb** and advice is a **noun**.
  **Eg.** We should not try to **advise** the others, unless asked for. Please give me your **advice** in this matter. advise = సలహా ఇవ్వు advice = సలహా

### adapt > < adopt > < adept

- **Adapt** means "to change for a new situation." **Adopt** usually means "to take something legally as your own." [దత్తత తీసుకోవడం].
- **Adept** is an adjective which means "good at doing something difficult." [నేర్పుతో]

***Examples:***

- The college has **adapted** a new evaluation policy.
- India has **adopted** Five-Year Plans from Russia.
- People say that the **adept** handling of Prashant Kishor has led to victory for Jagan in 2019 elections.

# When was the World Milk Day observed?



**K.S. Vijay Bhaskar,**
*Subject Expert*

## Model Questions

**1.** Where was the SWIFT India and South Asia Conference 2019 held?
1) New Delhi, Delhi
2) Chennai, Tamil Nadu
3) Kolkata, West Bengal
4) Mumbai, Maharashtra

**2.** Which city is set to host the 10th National Science Film Festival of India(NSFFI) in the year 2020?
1) Agartala, Tripura
2) Kolkata, West Bengal
3) Chennai, Tamil Nadu
4) Mumbai, Maharashtra

**3.** Which of the following Indian lyricist has penned the song 'Hawa Aane De' to spread awareness about Air pollution recently?
1) Sandeep Sahni
2) Harish Kamil
3) Santosh Krishan
4) Swanand Kirkire

**4.** Which international organization members have visited India as the chief guest of PM Modi's Swearing-in Ceremony?
1) South Asian Association for Regional Cooperation (SAARC) Countries
2) Association of South East Asian Nations(ASEAN)
3) BRICS Countries
4) Bay of Bengal Initiative for Multi Sectoral Technical and Economic Cooperation (BIMSTEC)

**5.** What is the name of the new ministry which is formed by merging Ministries of Water Resources and Drinking Water and Sanitation?
1) Ministry of Water and Sanitation
2) Ministry of Jal Shakti
3) Ministry of Jal and Sanitation
4) Ministry of Drinking Water

**6.** Who has become the youngest council of ministers in second term of Modi government?
1) Giriraj Singh
2) Piyush Goyal
3) Smriti Irani
4) Harsh Vardhan

**7.** How much of monthly pension has been approved by cabinet to small traders, businessmen, and shopkeepers under Pradhan Mantri Kisan Pension Yojana (PM-KPY) on 31st May 2019?
1) 2000 2) 2500
3) 3000 4) 3500

**8.** Union Cabinet has approved new initiative to control Foot & Mouth Disease (FMD) along with which disease to support livestock rearing farmers?
1) Encephalitis 2) Brucellosis
3) Cowpox 4) Syphilis

**9.** Which Indian city has highest concentration of health workers as NSSO data has showed that India has 20.6 health workers per 10,000 people?
1) Haryana 2) Punjab
3) Kerala 4) Delhi

**10.** What was the unemployment rate in India for the year 2017-2018 as per the survey conducted by National Sample Survey Office (NSSO)?
1) 6.1% 2) 6.2%
3) 6.3% 4) 6.4%

**11.** Where was the two day Yoga Mahotsava inaugurated ahead of International Day of Yoga (IDY) 2019?
1) Varanasi, Uttar Pradesh
2) Kolkata, West Bengal
3) New Delhi, Delhi
4) Mumbai, Maharashtra

**12.** Where was the Elephanta festival, a two day festival of art and culture held?
1) Mumbai, Maharashtra
2) Thiruvananthapuram, Kerala
3) Bengaluru, Karnataka
4) New Delhi, Delhi

**13.** Which city has became the southernmost city in the world?
1) Puerto Varas
2) Puerto Natales
3) Puerto Montt
4) Puerto Williams

**14.** Which of the following three countries along with India joined together to support ASEAN-led architecture mechanism to promote free, open, prosperous and inclusive Indo-Pacific region?
1) Vietnam,Cambodia and Japan
2) Myanmar, Indonesia and Bangladesh
3) US, Fiji and Australia
4) USA, Japan, and Australia

**15.** Which bank has partnered with Honda Motorcycle & Scooter India (HMSI) for providing financing solutions for vehicles across the country?
1) HDFC Bank
2) State Bank of India
3) IDFC First Bank
4) ICICI Bank

**16.** What is the GDP growth of India for the financial year 2020 as per Federation of Indian Chambers of Commerce and Industry (FICCI)?
1) 7.4% 2) 7.3 %
3) 7.2% 4) 7.1 %

**17.** Which entity has acquired 75percent of stake in Stater N.V, a subsidiary of the Netherlands-based ABN AMRO Bank?
1) Infosys
2) Tata Consultancy Services
3) Wipro 4) Cognizant

**18.** What is the rate of GDP growth in the January-March quarter(Q 4) of 2018-19 according to the data released by the Central Statistics Office (CSO)?
1) 5.8% 2) 6.5%
3) 6.8% 4) 7.1%




**19.** To which Indian state, Asian Development Bank(ADB) has approved $350 million loan to rehabilitate two state highways and other road improvement project?
1) Kerala 2) Bihar
3) Tamilnadu 4) Chattisgarh

**20.** How much Government of India has met the fiscal deficit target of for the Financial Year 2018-19?
1) 3.1% 2) 3.2%
3) 3.3% 4) 3.4%

**21.** With which country did India lose its spot as the world's fastest-growing economy by registering 6.3% annual growth in the January-March quarter?
1) China 2) Myanmar
3) Philippines 4) Japan

**22.** Which state's Health Department was conferred with the World Health Organization's Tobacco Control Award for 2019 during World No Tobacco Day?
1) Tamil Nadu 2) Rajasthan
3) Andhra Pradesh
4) Gujarat

**23.** How much crore was indulged in bank frauds in the year 2018-19 with over 6,800 cases as per the RBI's report?
1) Rs 71,500 crore
2) Rs 36,933 crore
3) Rs 65,010 crore
4) Rs 55300 crore

**24.** What is the price of Sovereign Gold Bonds (SGBs)-Series I for 2019-20?
1) Rs 3,576 per gram
2) Rs 3,676 per gram
3) Rs 3,196 per gram
4) Rs 3,976 per gram

**25.** Which IIT has signed with Indian Space Research Organization (ISRO) to set up Space Technology Cell (STC) within the premises?
1) IIT Mumbai
2) IIT Guwahati
3) IIT Delhi
4) IIT Kharagpur

**26.** What is the name of the new species of wasp identified in Goa recently?
1) Polistes carolina
2) Vespa velutina
3) Polistes dominula
4) Kudakrumia Rangnekari

**27.** Which institute has launched a Data Platform of 'Integrated Database on Infrastructure Projects' (IDIP) to improve the efficiency of Government Infrastructure Development?
1) IIT Bombay 2) IIT Madras
3) IIT Bangalore
4) IIT Khanpur

**28.** What is the name of the mobile application has launched by AYUSH Ministry to trace yoga events and centers providing training and instructor within the users range?
1) Yoga Router 2) Yoga locator
3) Yoga trace 4) Yoga map

**29.** What is the name of the long-range maritime surveillance aircraft launched by Indian Navy from Salalah in Oman to patrol the Gulf of Aden?
1) P-8 India(P-8I)
2) MiG-29 3) HAL Kiran
4) HAL Chetak

**30.** What is the name of the tribal woman of Odisha, who became the youngest MP of India by winning Keonjhar constituency, Odisha in 2019 election?
1) Poonam Mahajan
2) Heena Gavit
3) Priyanka Singh Rawat
4) Chandrani Murmu

**31.** Who took charge as the first full time female Finance Minister of India on 31st May, 2019?
1) Nirmala Sitharaman
2) Smriti Zubin Irani
3) Debasree Chaudhuri
4) Renuka Singh Saruta

**32.** Which ministry did Subrahmanyam Jaishankar the former foreign secretary took charge as cabinet minister on 31st May, 2019?
1) Ministry of Chemicals and Fertilizers
2) Ministry of Human Resource Development
3) Ministry of Food Processing Industries
4) Ministry of External Affairs

**33.** Who succeeds Nirmala Sitharaman and assumed charge as Minister of Defence in newly formed government on 31st May, 2019?
1) Smriti Zubin Irani
2) Raj Nath Singh
3) Narendra Singh Tomar
4) Piyush Goyal

**34.** Who has became the first IAF woman pilot to become fully operational by day on Hawk advanced jet aircraft?
1) Padmavathy Bandopadhyay
2) Priya Jhingan
3) Mohana Singh
4) Nivedita Choudhary

**35.** Who was elected as the President of El Salvador?
1) Antonio Saca
2) Salvador Sánchez Cerén
3) Carlos Calleja
4) Nayib Bukele

**36.** Who was re-appointed as National security Advisor (NSA) for 5 years and elevated to cabinet rank thus becoming first NSA to receive the cabinet rank?
1) M. K. Narayanan
2) Ajith Doval
3) Shivshankar Menon
4) Brajesh Mishra

**37.** Where was the International Shooting Sport Federation (ISSF) World Cup 3 2019 held recently?
1) Munich, Germany
2) Rio de Janeiro, Brazil
3) Beijing, China
4) Buenos Aires, Argentina

**38.** Who won gold medal in 10 metre air pistol in Men's Category and broke his own world record?
1) Jitu Rai
2) Saurabh Chaudhary
3) Abhishek Verma
4) Vijay Kumar

**39.** What is the name of the Indian Shooter, who clinches seventh Olympic quota for 2020 Tokyo Olympics?
1) Saurabh Chaudhary
2) Apurvi Chandela
3) Manu Bhaker
4) Rahi Sarnobat

**40.** Where was the Under-20 Eurasian Athletics Championships held?
1) Mongolia 2) Tajikistan
3) Kyrgyztan 4) Kazhakstan

**41.** Which Football Club had won UEFA Europa League 2019 at the Baku Olympic Stadium, Azarbaijan?
1) Arsenal
2) Manchester City
3) Liverpool 4) Chelsea

**42.** What was the theme of the World No Tobacco Day 2019 observed on May 31st?
1) 'Tobacco and Lung health'
2) 'Tobacco and heart disease'
3) 'Tobacco-a threat to development'
4) 'Get Ready for Plain Packaging'

**43.** When was the World Milk Day observed?
1) May 30th 2) May 31st
3) June 1st 4) June 2nd

### KEY

| | | | | |
|---|---|---|---|---|
| 1) 4 | 2) 1 | 3) 4 | 4) 4 | 5) 2 |
| 6) 3 | 7) 3 | 8) 2 | 9) 4 | 10) 1 |
| 11) 3 | 12) 1 | 13) 4 | 14) 4 | 15) 3 |
| 16) 3 | 17) 1 | 18) 1 | 19) 4 | 20) 4 |
| 21) 1 | 22) 2 | 23) 1 | 24) 3 | 25) 2 |
| 26) 4 | 27) 2 | 28) 2 | 29) 1 | 30) 4 |
| 31) 1 | 32) 4 | 33) 2 | 34) 3 | 35) 4 |
| 36) 2 | 37) 1 | 38) 2 | 39) 3 | 40) 4 |
| 41) 4 | 42) 1 | 43) 3 | | |

సూర్య ప్రజ్ఞ PRAGNA

# GENERAL AWARENESS

1. జైన తీర్థంకరుడు పార్శ్వనాథుని జైన సూత్రాలకు మహావీరుడు అదనంగా చేర్చినది ఏది ?
(ఎ) బ్రహ్మచర్యం
(బి) సత్యం
(సి) అహింస
(డి) దయ
2. గౌతమబుద్ధుడు పేర్కొన్న నాలుగు గొప్ప సత్యాలలో లేనిది ఏది ?
(ఎ) దుఃఖం
(బి) దుఃఖకారణం
(సి) దుఃఖం నుండి విముక్తి
(డి) ఆత్మశాశ్వతమైనది
3. కింద ఉన్న బౌద్ధమత సూత్రాలలో సరిగా పేర్కొన్నది ఏది ?
(ఎ) బుద్ధుడు కర్మ సిద్ధాంతాన్ని తిరస్కరించాడు
(బి) బుద్ధుడు పునర్జన్మ నమ్మకాన్ని తిరస్కరించాడు
(సి) బుద్ధుడు దేవుడి ప్రసక్తి తేలేదు.
(డి) అన్ని సరిగా ఉన్నాయి.
4. ఈ కిందివాటిని జతపర్చండి.

| రాజధాని | రాజ్యం |
|---|---|
| 1. అయోధ్య | ఎ. కోసల |
| 2. పాటలీపుత్ర | బి. పాట్నా |
| 3. కోశాంబి | సి. వత్స |
| 4. చంప | డి. ఛేది |
| 5. శక్తిమతి | ఇ. అంగ |

(ఎ) బి, సి, డి, ఎ, ఇ
(బి) ఎ, బి, సి, ఇ, డి
(సి) డి, సి, ఎ, బి, ఇ
(డి) సి, డి, ఎ, బి, ఇ
5. ఈ కిందివాటిని జతపర్చండి.
1. బౌద్ధమతగ్రంధాలు
2. జైనమతగ్రంధాలు
3. సింహళ బౌద్ధ గ్రంధాలు
4. కాశ్మీర్ చరిత్రను తెలిపే గ్రంథం
5. బౌద్ధమతచరిత్ర
ఎ. తారానాథుడు
బి. రాజతరంగిణి
సి. దీపవంశం, మహావంశం
డి. ద్వాదశాంగములు
ఇ. త్రిపీటకములు
(ఎ) ఇ, డి, సి, బి, ఎ
(బి) డి, సి, బి, ఎ, ఇ
(సి) సి, బి, ఎ, ఇ, డి
(డి) బి, ఎ, ఇ, డి, సి
6. భారతతత్వ సిద్ధాంతం మహావీరుని బోధనల నుండి స్వీకరించినదేమిటి ?
(ఎ) ఆత్మ శాశ్వతమైనది
(బి) దేవునికి ఏగుణము లేదు
(సి) పునర్జన్మ సిద్ధాంతం
(డి) అహింస
7. క్రీ.పూ.4వ శతాబ్దంలో చంద్రగుప్త మౌర్యునితో కలిసి దక్షిణాదిన శ్రావణ బెళగోళకు చేరిన జైనముని ఎవరు
(ఎ) మొగలి పుత్రతిస్స
(బి) స్థులభద్రుడు
(సి) భద్రబాహు
(డి) బాహుబలి
8. ఈకిందివారిలో 'బుద్ధచరిత్ర' రాసినవారు ఎవరు ?
(ఎ) కాళిదాసు
(బి) నాగార్జునుడు
(సి) చరకుడు
(డి) అశ్వఘోషుడు
9. బౌద్ధసన్యాసి, తత్వవేత్త నాగార్జునుడు ఎవరి సమకాలీనుడు ?
(ఎ) అశోకుడు
(బి) కనిష్కుడు
(సి) హర్షుడు
(డి) చంద్రగుప్త మౌర్యుడు
10. నిర్వాణాన్ని పొందడానికి ఏమి చేయాలని బుద్ధుడు సూచించాడు ?
(ఎ) సన్యసించడం
(బి) అష్టాంగమార్గాన్ని అనుసరించడం
(సి) పూజలు, కర్మకాండలు చేయడం
(డి) ఏదీకాదు
11. మహాయాన మతం ఎక్కడ పుట్టింది ?
(ఎ) నేపాల్
(బి) ఆఫ్ఘనిస్థాన్
(సి) కచ్
(డి) ఆంధ్రప్రదేశ్
12. భారతదేశంపై దండెత్తిన మొదటి విదేశీరాజు ఎవరు
(ఎ) పురుషోత్తముడు
(బి) డేరియస్-1
(సి) అలెగ్జాండర్
(డి) సెల్యూకస్ నికేటర్
13. మాధ్యమిక బౌద్ధతత్వాన్ని ప్రతిపాదించింది ఎవరు ?
(ఎ) భద్రబాహు
(బి) పార్శ్వనాథ
(సి) స్థూలభద్రుడు
(డి) నాగార్జునుడు
14. బుద్ధుడు మొదటి బోధనను ఎక్కడ చేశాడు ?
(ఎ) బుద్ధగయ
(బి) సారనాథ్
(సి) లుంబిని
(డి) కుశినగర
15. గౌతమబుద్ధుడు, మహావీరుడు ఏ వర్ణానికి చెందినవారు ?
(ఎ) బ్రాహ్మణులు
(బి) క్షత్రియులు
(సి) వైశ్యులు
(డి) శూద్రులు
16. బుద్ధుడు ఏ విషయంపై చర్చను నిరాకరించాడు ?
(ఎ) ఆత్మ
(బి) దేవుడు
(సి) ఆత్మ, దేవుడు
(డి) ఏదీకాదు
17. బౌద్ధమతం, ఏ రాజు కాలంలో హీనయాన, మహాయాన శాఖలుగా చీలిపోయింది ?
(ఎ) అశోకుడు
(బి) అజాతశత్రువు
(సి) హర్షుడు
(డి) కనిష్కుడు
18. ఎన్నో బౌద్ధసంగీతిలో హీనయాన, మహాయాన శాఖలుగా బౌద్ధ మతం చీలిపోయింది ?
(ఎ) 4వది
(బి) 3వది
(సి) 2వది
(డి) మొదటిది
19. ఉదయగిరి కొండలలో జైనులకు గుహాలయాలు నిర్మించిన కళింగ చక్రవర్తి ఎవరు ?
(ఎ) అశోకుడు
(బి) ఖారవేలుడు
(సి) కపిలేశ్వర గజపతి
(డి) ప్రతాపరుద్ర గజపతి
20. భారతీయ తర్కశాస్త్ర పితామహుడు ఎవరు ?
(ఎ) అశ్వఘోషుడు
(బి) అసంగుడు
(సి) దిజ్ఞాగుడు
(డి) నాగార్జునుడు
21. ఈ కిందివానిలో దేనిని జైనమతం నమ్ముతుంది ?
(ఎ) పునర్జన్మ
(బి) వేదసంస్కృతి
(సి) త్రిరత్నాలు
(డి) హింస
22. జైనులు ఎవరిని పూజిస్తారు ?
(ఎ) దేవుడిని
(బి) ప్రకృతిని
(సి) తీర్థంకరులను
(డి) బుద్ధుడిని
23. బుద్ధుడు, మహావీరుడు ఎవరు ?
(ఎ) సంస్కర్తలు
(బి) తత్వవేత్తలు
(సి) సన్యాసులు
(డి) దేవతలు
24. బుద్ధుడు ఏ వృక్షం కింద జ్ఞానబోధనను పొందాడు
(ఎ) మఱ్ఱి
(బి) అశోక
(సి) నేరేడు
(డి) బోధి
25. ఆచరణరీత్యా బౌద్ధ, జైనమతాలలో ఏది కఠినమైనది
(ఎ) బౌద్ధమతం
(బి) జైనమతం
(సి) రెండూ
(డి) ఏదీకాదు
26. బౌద్ధమత ప్రచారానికి ప్రచారకులను పంపడానికి ఏ బౌద్ధ సంగీతిలో నిర్ణయించారు ?
(ఎ) 1
(బి) 2
(సి) 3
(డి) 4
27. జైనుల నమ్మకంలో చివరి తీర్థంకరుడు ఎవరు ?
(ఎ) వృషభ నాథుడు
(బి) పార్శ్వ నాథుడు
(సి) మహావీరుడు
(డి) బుద్ధుడు
28. బుద్ధుడిని దేవుడిగా పూజించే బౌద్ధమత శాఖ ఏది ?
(ఎ) దిగంబరులు
(బి) మహాయానం
(సి) హీనయానం
(డి) శ్వేతంబరులు
29. ఈ కిందివాటిలో భారత తత్వశాస్త్రంలో తొలిశాఖ ఏది ?
(ఎ) కర్మమీమాంస
(బి) సంఖ్యాశాస్త్రం
(సి) వైశేషిక
(డి) యోగ
30. ఈక్రిందివాటిలో జైనకట్టడాలు లేని ప్రాంతం ఏది ?
(ఎ) ఐహోలు రాతిగుహలు (కర్నాటక)
(బి) ఉదయగిరి గుహలు (ఒరిస్సా)
(సి) బాదామి (కర్నాటక)
(డి) ఏదీకాదు
31. క్రీ.పూ 6వ శతాబ్దంలో మగధ రాజ్యాన్ని పాలించిన దెవరు ?
(ఎ) శిశునాగవంశం
(బి) నందవంశం
(సి) హర్యంక వంశం
(డి) మౌర్యవంశం
32. ఈ కిందివాటిని జతపర్చండి.
1. అశోకచక్రం ఎ. సాంచి
2. రాతితో చెక్కిన గుహలు బి.సారనాథ్
3. బౌద్ధస్థూపం సి. బారాబర్
(ఎ) ఎ, బి, సి
(బి) సి, బి, ఎ
(సి) బి, సి, ఎ
(డి) ఎ, సి, బి
33. బుద్ధుని ప్రధాన శిష్యుడు ఎవరు ?
(ఎ) ఆనందుడు
(బి) రాహులుడు
(సి) ఆనందవర్ధనుడు
(డి) అందరూ
34. క్రీ.పూ.6వ శతాబ్దంలో భారతదేశపు వాయవ్య ప్రాంతాన్ని ఆక్రమించిన పర్షియా రాజు ఎవరు ?
(ఎ) సైరస్-1
(బి) డేరియస్-1
(సి) సైరస్-2
(డి) డేరియస్-2
35. బుద్ధుని విగ్రహారాధనను చేసే బౌద్ధమత శాఖ ఏది ?
(ఎ) హీనయానం
(బి) వజ్రాయనం
(సి) మహాయాన శాఖ
(డి) ఏదీకాదు
36. హర్యంక వంశ స్థాపకుడు ఎవరు ?
(ఎ) బిందుసారుడు
(బి) అజాతశత్రువు
(సి) మహాపద్మనందుడు
(డి) బింబిసారుడు
37. బుద్ధుని బోధనలలో ప్రధాన సూత్రాలు ఏవి ?
(ఎ) బ్రహ్మచర్యం
(బి) దైవారాధన
(సి) మంచి ఆలోచన, మంచి ప్రవర్తన
(డి) అన్నీ
38. జైనమతాన్ని సంస్కరించినవాడు ఎవరు ?
(ఎ) మహావీరుడు
(బి) పార్శ్వనాథుడు
(సి) ఋషభనాథుడు
(డి) అజితనాథుడు
39. స్థూపాలంటే ఏవి ?
(ఎ) బౌద్ధ మఠాలు
(బి) జైనుల మఠాలు
(సి) బౌద్ధుల ఆలయాలు లేదా చైత్యాలు
(డి) బౌద్ధ భిక్షువుల అస్థికలపై నిర్మించిన కట్టడాలు
40. ఆరామాలు లేక విహారాలు అంటే ఏవి ?
(ఎ) బౌద్ధ ప్రార్థనా మందిరాలు
(బి) బౌద్ధ భిక్షువుల విశ్రాంతి గృహాలు
(సి) బౌద్ధ మతస్థుల సమాధులు
(డి) ఏదీకాదు
41. చైత్యం అంటే ఏమిటి ?
(ఎ) బౌద్ధ భిక్షువుల ప్రార్థనామందిరాలు
(బి) బౌద్ధ భిక్షువుల విశ్రాంతి గృహాలు
(సి) బౌద్ధ మతస్థుల సమాధులు
(డి) ఏదీకాదు
42. మగధ రాజ్యా తొలి రాజధాని ఏది ?
(ఎ) పాటలీపుత్రం (బి) గయ
(సి) కాశీ (డి) రాజగృహ లేక గిరిప్రజము
43. పాటలీపుత్ర నగర నిర్మాత ఎవరు?
(ఎ) అజాతశత్రువు
(బి) మహాపద్మనందుడు (సి) బింబిసారుడు
(డి) బిందుసారుడు

జవాబులు

1.ఎ 2.డి 3.సి 4.ఎ 5.ఎ 6.డి 7.సి 8.బి 9.బి 10.బి 11.డి 12.బి 13.డి 14.బి 15.బి 16.బి 17.డి 18.ఎ 19.బి 20.సి 21.సి 22.సి 23.ఎ 24.డి 25.బి 26.సి 27.సి 28.బి 29.బి 30.డి 31.బి 32.సి 33.ఎ 34.బి 35.సి 36.డి 37.సి 38.ఎ 39.డి 40.బి 41.ఎ 42.డి 43.ఎ

# స్త్రీ-పురుషుల సమానత్వంలో భారత్‌కు 95వ స్థానం

యన్.సంతోష్‌కుమారాచారి
జీకే,కరెంట్ అఫైర్స్ నిపుణులు
హైదరాబాద్
ఫోన్ : 9848286270



కరెంట్ అఫైర్స్

## అంతర్జాతీయం

### నవంబర్‌లో శ్రీలంక అధ్యక్ష ఎన్నికలు

2019, నవంబర్ 15 నుంచి డిసెంబర్ 7 మధ్య శ్రీలంక అధ్యక్ష ఎన్నికలు నిర్వహించనున్నట్టు శ్రీలంక ఎన్నికల సంఘం అధ్యక్షుడు మహీంద్ర దేశప్రియ తెలిపారు. ప్రస్తుత అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన ఐదేండ్ల పదవీకాలం 2020 జనవరి 5కి ముగుస్తుంది. నిబంధనల ప్రకారం దీనికి నెల రోజుల ముందే ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మాజీ అధ్యక్షుడు మహింద్ర రాజపక్సేను ఓడించి 2015 జనవరి 8న సిరిసేన లంక అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు.

### గగనతల నిషేధాన్ని పొడిగించిన పాక్

భారత సరిహద్దుల్లోని గగనతలంపై విధించిన నిషేధాన్ని పాకిస్తాన్ వరుసగా రెండోసారి పొడిగించింది. 2019 జూన్ 14 వరకు ఈ మార్గంలో వాణిజ్య విమాన సేవలు నిలిపివేస్తూ నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 26న పాకిస్తాన్‌లోని బాలాకోట్ లో భారత వైమానికదాడులు తర్వాత.. భారత సరిహద్దుల్లోని తన గగనతలంపై వాణిజ్య విమానాలు వెళ్లకుండా నిషేధం విధించింది. మే 15తో ఇది ముగియడంతో... మే 30 వరకు నిషేధాన్ని పొడిగించింది. తాజాగా జూన్ 14 వరకు తమ గగనతలంపై నిషేధాన్ని పొడిగిస్తున్నట్టు ప్రకటించింది. నిషేధం కారణంగా యూరోప్, ఆగ్నేయాసియా విమానాలపై తీవ్ర ప్రభావం పడుతోంది.

### రక్షణ బడ్జెట్‌ను తగ్గించుకున్న పాక్ సైన్యం

పాకిస్తాన్ సైన్యం తన రక్షణ బడ్జెట్‌ను స్వచ్ఛందంగా తగ్గించుకుంది. దేశం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. తదుపరి ఆర్థిక సంవత్సరానికి రక్షణ బడ్జెట్‌లో స్వచ్ఛందంగా కోత విధించినా భద్రతాపరంగా ఎలాంటి ప్రభావం ఉండబోదని సైనిక మీడియా విభాగం పేర్కొంది. కోత ప్రభావాన్ని త్రివిధ దళాలు అంతర్గత చర్యల ద్వారా సర్దుబాటు చేసుకుంటాయన్నారు.

### శ్రీలంకలో 9 మంది ముస్లిం మంత్రుల రాజీనామా

శ్రీలంకలో ముస్లిం వర్గానికి చెందిన 9 మంది మంత్రులు, ఇద్దరు ప్రొవిన్షియల్ గవర్నర్లు 2019 జూన్ 3న రాజీనామా చేశారు. ముగ్గురు ముస్లిం నేతలకు ఉగ్రవాదులతో సంబంధాలున్నాయంటూ ఆరోపణలొచ్చిన నేపథ్యంలో.. వారిపై దర్యాప్తులో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకుగాను తాము పదవి నుంచి తప్పుకుంటున్నట్టు తెలిపారు. దేశ జనాభాలో 9 శాతంగా ఉన్న తమ వర్గం ప్రజలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమయిందని విమర్శించారు.

### 'మీటూ' తరహాలో జపాన్‌లో 'కూటూ' ఉద్యమం



ఉద్యోగ వేటయినా... పనిచేసే చోట యినా... మహిళలు తప్పని సరిగా ఎత్తు జోళ్లనే ధరించి రావాలని యాజ మాన్యాలు కోరుతుండటాన్ని నిరసిస్తూ, జపాన్‌లో ప్రారంభమైన 'కూటూ' ఉద్యమం తీవ్రరూపం దాల్చుతోంది. పాదరక్షలను ధరించే విషయంలో స్త్రీ, పురుషుల మధ్య వ్యత్యాసం చూపడం వివక్ష పూరితమంటూ 2019 జూన్ 3న కొందరు మహిళలు ప్రభుత్వాన్ని ఆశ్రయించారు. ఎత్తు జోళ్లు వేసుకుని రావాలని యాజమాన్యాలు ఉద్యోగినులను ఒత్తిడి చేయకుండా ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నది వారి ప్రధాన డిమాండ్. ఈ మేరకు కార్మికశాఖలో పిటిషన్ కూడా దాఖలు చేశారు.

### భారత్‌కు జీఎస్‌పీ హోదా రద్దు

భారత్‌కు కల్పించిన ప్రాధాన్య వాణిజ్య హోదా(జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్స్-జీఎస్‌పీ)ని అమెరికా రద్దు చేసింది. 2019, జూన్ 5వ తేదీ నుంచి ఇది అమల్లోకి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దాంతో ఈ హోదా కింద భారత్‌కు అమెరికా నుంచి అందుతున్న సుమారు రూ.39 వేల కోట్ల(560 కోట్ల డాలర్లు) విలువైన వాణిజ్య రాయితీలు రద్దవుతాయి. తన మార్కెట్లలోకి అమెరికా ఉత్పత్తులకు సమానమైన అవకాశం కల్పిస్తామని భారత్ హామీ ఇవ్వదని నిర్ధారణకు రావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ట్రంప్ పేర్కొన్నారు.

## జాతీయం

### దేశంలో 6.1 శాతంగా నిరుద్యోగ స్థాయి

దేశంలో నిరుద్యోగ స్థాయి 6.1 శాతంగా ఉందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. గడిచిన 45 ఏళ్లలో ఇదే అత్యధిక స్థాయి. ఎన్నికలకు ముందు లీకైన ఒక పత్రాన్ని ఇది ధ్రువీకరించింది. కేంద్రంలో నరేంద్రమోడి నేతృత్వంలోని సర్కారు రెండోసారి బాధ్యతలు చేపట్టిన రోజునే ఈ వివరాలను కేంద్ర కార్మిక శాఖ విడుదల చేసింది. ఉద్యోగ అర్హత కలిగిన యువతకు సంబంధించి పట్టణాల్లో 7.8 శాతం, గ్రామాల్లో 5.3 శాతం మేర నిరుద్యోగం ఉన్నట్టు వెల్లడైంది. పురుషుల్లో 6.2 శాతం, మహిళల్లో 5.7 శాతం మందికి ఉద్యోగాలు లేవు.

### త్రిభాషా విధానానికి కేంద్రం సవరణ

దేశంలోని విద్యార్థులందరూ హిందీ తప్పనిసరిగా నేర్చుకోవాలంటూ జాతీయ నూతన విద్యా విధాన ముసాయిదా (డ్రాఫ్టు)లో పొందుపరిచిన నిబంధనను కేంద్రం సవరించింది. కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ 2019 జూన్ 3న ఈ మేరకు ముసాయిదాలో మార్పులు చేసింది. హిందీయేతర రాష్ట్రాల్లోనూ తృతీయ భాషగా హిందీని విద్యార్థులు అభ్యసించాలన్న ప్రతిపాదనపై దక్షిణాది రాష్ట్రాల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడటంతో కేంద్రం వెనక్కు తగ్గింది. 6వ లేదా 7 తరగతి(గ్రేడ్)లో విద్యార్థులు తృతీయ భాషను ఎంచుకోవటం /మార్చుకోవటం చేయవచ్చని పేర్కొంది.

### 20 నుంచి రాజ్యసభ సమావేశాలు



రాజ్యసభ సమావేశాలు 2019 జూన్ 20 నుంచి జూలై 26 వరకు నిర్వహించనున్నట్టు రాజ్యసభ సెక్రటరీ జనరల్ దేశ్ దీపక్ ప్రకటనలో వెల్లడించారు. లోక్‌సభ సమావేశాలు 2019 జూన్ 17 నుంచి ప్రారంభం కానున్నాయి. 17, 18 తేదీల్లో కొత్తగా ఎంపికైన ఎంపీల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. 19వ తేదీన స్పీకర్‌ను ఎన్నుకుంటారు. 20వ తేదీన ఉదయం 11 గంటలకు రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ప్రసంగించనున్నారు. ఈ సమావేశాల్లోనే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

### మోడీ అధ్యక్షతన 2 మంత్రివర్గ సంఘాలు

ఆర్థికాభివృద్ధి, ఉద్యోగ కల్పనలపై సూచనలు ఇవ్వడానికి ప్రధాని నరేంద్రమోడీ మంత్రులతో 2 ఉన్నత స్థాయి సంఘాలను ఏర్పాటు చేశారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో జనవరి-మార్చి త్రైమాసికంలో వృద్ధి రేటు 5.8 శాతం ఉంటుందని అంచనా వేయగా, అంతకన్నా తక్కువగానే నమోదయింది. నిరుద్యోగం గత 45 ఏళ్లలో ఎన్నడూ లేనివిధంగా 2017-18లో 6.1 శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలో కమిటీల ఏర్పాటుకు ప్రాధాన్యం ఏర్పడింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జులై 5న ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో ఈ కమిటీల సిఫార్సులను పొందుపరుస్తారు.

### ప్రధాని అధ్యక్షతన భద్రత వ్యవహారాల మంత్రివర్గ సంఘం

భద్రత వ్యవహారాల మంత్రివర్గ సంఘాన్ని(సీసీఎస్) ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం 2019 జూన్ 5న ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జయ్‌శంకర్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభ్యులుగా ఈ కమిటీ ఏర్పాటయింది. జాతీయ భద్రత, విదేశీ సంబంధాలను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది.

### నీతి అయోగ్ పునర్వ్యవస్థీకరణ

రాజీవ్‌కుమార్ ఉపాధ్యక్షుడిగా నీతి అయోగ్ పునర్వ్యవస్థీ కరణకు ప్రధాని నరేంద్రమోడీ 2019 జూన్ 6న ఆమోదం తెలిపారు. అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతా రామన్, నరేంద్ర సింగ్ తోమర్‌లను నీతి అయోగ్‌లో ఎక్స్ అఫీషియో సభ్యునిగా నియమించారు. కాగా, నితిన్ గడ్కరీ, పీయూష్ గోయల్, తవార్‌చంద్ గెహ్లాట్, ఇంద్రజిత్ సింగ్‌లను ప్రత్యేక ఆహ్వానితులుగా నియ మించారు. నీతి అయోగ్‌లో ప్రస్తుతం శాశ్వత సభ్యులుగా ఉన్న వీకే సారస్వత్, రమేష్ చంద్, వీకే పాల్‌లు కొనసాగనున్నారు. అయితే, 2015 సంవత్సరంలో నీతి ఆయోగ్ ఏర్పాటైనప్పుడు శాశ్వత సభ్యుడిగా ఉన్న వివేక్ దెబ్రోయ్‌కు ఉద్వాసన పలికారు.

### డ్రెస్‌కోడ్‌పై తమిళనాడు ప్రభుత్వం ఆదేశాలు

ప్రభుత్వ ఉద్యోగులు హుందాగా ఉండే సంప్రదాయ డ్రెస్‌కోడ్ పాటించాలని తమిళనాడు ప్రభుత్వం 2019 జూన్ 1న ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా సచివాలయ మహిళా ఉద్యోగులు ధరించాల్సిన దుస్తులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గిరిజా వైద్యనాథన్ జీవో జారీ చేశారు. మహిళా ఉద్యోగులు ఇకపై చీర, సల్వార్ కమీజ్, చుడీదార్‌లను మాత్రమే ధరించి విధులకు హాజరు కావాలని కోరింది. పురుషులు ప్యాంటు, షర్టు ధరించాలని రంగు రంగుల టీ షర్టులు నిషేధమని పేర్కొంది.

### ఆగస్టు తర్వాత కశ్మీర్ శాసనసభ ఎన్నికలు

2019, ఆగస్టు 15న అమర్‌నాథ్ యాత్ర ముగిసిన తర్వాత జమ్మూ కశ్మీర్ శాసనసభ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటిస్తామని ఎన్నికల సంఘం 2019 జూన్ 4న వెల్లడించింది. అమర్‌నాథ్ యాత్ర జూలై నెలలో ప్రారంభం కానుంది. 2018 జూన్‌లో పీడీపీ-బీజేపీల సంకీర్ణ ప్రభుత్వం కూలిపోయిన అనంతరం కశ్మీర్‌లో ప్రజలచేత ఎన్నికైన ప్రభుత్వ పాలన లేదు. ఆ రాష్ట్రంలో 2018 జూన్ 19 నుంచి డిసెంబర్ 19 వరకు గవర్నర్ పాలన, ఆ తర్వాత రాష్ట్రపతి పాలన నడుస్తోంది. జూన్ 19న రాష్ట్రపతి పాలన గడువు ముగుస్తుండగా, దాన్ని పొడిగించేందుకు అంతా సిద్ధం చేశారు.

### ఢిల్లీ మహిళలకు ఉచిత ప్రయాణం

ఢిల్లీ ప్రభుత్వం మహిళలకు అక్కడి ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బస్సుల్లో, సిటీ బస్సుల్లో, మెట్రో రైళ్లలో ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు ప్రకటించింది. 2019 జూన్ 3న సీఎం కేజ్రీవాల్ ఈ నిర్ణయాన్ని అధికారికంగా వెల్లడించారు. ప్రజా రవాణాలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు, వారికి సురక్షితమైన రవాణా సదుపాయాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

### ఎనిమిది కేబినెట్ కమిటీలు ఏర్పాటు

కేంద్ర ప్రభుత్వం ఎనిమిది కీలక మంత్రివర్గ సంఘాలను (కేబినెట్ కమిటీ) ఏర్పాటు చేసింది. ఈ కమిటీల్లో కొన్నిటికి ప్రధాని నరేంద్ర మోడి, మరికొన్నిటికి హోం మంత్రి అమిత్‌షా అధ్యక్షులుగా ఉన్నారు. మొత్తం ఎనిమిది కమిటీల్లో అమిత్‌షాకు స్థానం లభించగా... ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఏడు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆరు కమిటీల్లో చోటు దక్కించుకున్నారు. గత ప్రభుత్వంలో ఏర్పాటయిన ఆరు మంత్రివర్గ సంఘాలను ఇప్పుడు పునర్వ్యవస్థీకరించారు. వీటితో పాటు పెట్టుబడి, ఆర్థిక వృద్ధి, ఉపాధి, నైపుణ్యాభివృద్ధిలపై కొత్తగా రెండు కమిటీలను ఏర్పాటు చేశారు.

### స్త్రీ-పురుషుల సమానత్వంలో భారత్‌కు 95వ స్థానం

స్త్రీ-పురుషుల సమానత్వంలో భారత్ 95వ స్థానంలో నిలిచింది. 129 దేశాల్లో పేదరికం, ఆరోగ్యం, అక్షరాస్యత, విద్యార్హతలు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాల ప్రాతిపదికన జాబితా రూపొందించగా... 56.2 సగటు స్కోరుతో భారత్ 95వ స్థానంలో నిలిచింది. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని 23 దేశాల్లో 17వ ర్యాంకు సాధించింది. డెన్మార్క్ మొదటి స్థానం దక్కించుకోగా, ఆఫ్రికా దేశం చాద్ చివరిలో నిలిచింది.

### ప్రపంచంలో అత్యంత రద్దీ నగరంగా ముంబై



ప్రపంచంలోనే అత్యంత రద్దీ నగరంగా దేశ ఆర్థిక రాజధాని ముంబై నిలిచింది. ఈ మేరకు 2019 జూన్ 5న ట్రాఫిక్ ఇండెక్స్-2018ని టామ్ టామ్ సంస్థ విడుదల చేసింది. వాహనదారులు అత్యధికంగా ట్రాఫిక్ జామ్ బారిన పడుతున్న నగరాల్లో ముంబై అగ్రస్థానంలో నిలిచిందని ఈ నివేదిక పేర్కొంది. టామ్ టామ్ నివేదిక ప్రకారం ముంబై తర్వాత కొలంబియా రాజధాని బొగోటా (63 శాతం), పెరూ రాజధాని లిమా(58 శాతం) నగరాల్లో అధిక ట్రాఫిక్ జామ్ ఉంది.

### కేంద్ర మంత్రుల్లో 91శాతం కోటీశ్వరులు : ఏడీఆర్

కేంద్ర మంత్రివర్గంలో చేరిన వారిలో 91 శాతం మంది కోటీశ్వరులు కాగా, 39 శాతం మందిపై వివిధ కేసులున్నట్టు అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రీఫామ్స్ (ఏడీఆర్) సంస్థ పేర్కొంది. మంత్రులుగా నియమితులైన 56 మంది ఎన్నికల్లో పోటీ సందర్భంగా ఈసీకి సమర్పించిన ప్రమాణ పత్రాలను ఏడీఆర్ విశ్లేషించి ఈ అంశాలను వెల్లడించింది. 2014లో మంత్రుల్లో 92 శాతం కోటీశ్వరులుండగా 2019 మంత్రివర్గంలో ఒక శాతం తగ్గారు.

### చిన్నారుల ప్రాణాలు తీస్తున్న వాయుకాలుష్యం



భారత్‌లో వాయు కాలుష్యం పెను భూతంగా మారి ఏటా లక్షమంది చిన్నారుల ప్రాణాలను బలితీసు కుంటోందని ఒక నివేదిక వెల్లడించింది. దేశ వ్యాప్తంగా చోటుచేసు కుంటున్న 12.5శాతం మరణాలకు ఈ కాలుష్యమే కారణమవు తోందని తెలిపింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం నేపథ్యంలో 'సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్ఈ)'.. 'భారత్‌లో పర్యావరణ పరిస్థితి(ఎస్‌వోఈ)' పేరుతో 2019 జూన్ 5న నివేదికను వెల్లడించింది. నివేదిక ప్రకారం.. మనదేశంలో ప్రతి పదివేల మంది చిన్నారుల్లో 8.5 మంది ఐదేళ్లు కూడా నిండకముందే వాయుకాలుష్యం కారణంగా మరణిస్తున్నారు.

### భారత్ వృద్ధి 7.5 శాతం :ప్రపంచ బ్యాంక్

2019-20 ఆర్థిక సంవత్సరం సహా వచ్చే మూడేళ్లూ భారత జీడీపీ వృద్ధి 7.5 శాతంగా ఉంటుందని ప్రపంచబ్యాంకు అంచనా వేసింది. దీంతో 2019-20 సంవత్సరానికి భారత వృద్ధి రేటు 7.5 శాతంగా ఉండొచ్చన్న గత అంచనాను కొనసాగించినట్టయింది. భారత్‌లో పెట్టుబడులు, ప్రైవేటు వినియోగం బలంగా ఉండడం వృద్ధి రేటుకు మద్దతుగా నిలుస్తాయని పేర్కొంది. ఈ మేరకు అంతర్జాతీయ ఆర్థిక వృద్ధి అంచనాలను ప్రపంచ బ్యాంకు 2019 జూన్ 5న విడుదల చేసింది.

### ఆన్‌లైన్‌లో నగదు బదిలీ ఉచితం

ఆన్‌లైన్‌లో నగదు బదిలీకి(ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ ద్వారా జరిపే లావాదేవీలపై) ప్రస్తుతం విధిస్తున్న ఛార్జీలను తొలగించాలని ఆర్‌బీఐ నిర్ణయించింది. ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ ద్వారా జరిగే లావాదేవీలకు బ్యాంకులు కూడా వినియోగదారులపై ఈ ఛార్జీలు విధించకూడదని, దీనికి సంబంధించి ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొంది.

### కీలక వడ్డీ రేట్లను తగ్గించిన ఆర్‌బీఐ

కీలక పాలసీ వడ్డీ రేట్లు అయిన రెపో రేటు, రివర్స్ రెపో రేటును రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వరుసగా మూడోసారి పావుశాతం(25 బేసిస్ పాయింట్లు) తగ్గించింది. దీంతో రెపో రేటు 5.75 శాతానికి, రివర్స్ రెపో 5.50 శాతానికి దిగొచ్చాయి. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ ఆధ్వర్యంలో 2019 జూన్ 6న జరిగిన పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

### పంజాబ్ మెయిల్‌కు 107 ఏళ్లు పూర్తి



మన దేశంలోనే అత్యంత దూరం నడిచే పాత రైలు బండి పంజాబ్ మెయిల్ 2019 జూన్ 1తో 107 ఏళ్లను పూర్తి చేసుకుంది. ఆవిరితో నడిచే ఈ రైలును 1912 జూన్ 1న ప్రారంభించారు. బ్రిటిషు ఇండియాలో ముంబై నుంచి పెషావర్ (ప్రస్తుతం పాక్‌లో ఉంది) వరకు ఈ రైలు నడి చింది. బ్రిటీష్ ఇండియాలో అత్యంత వేగంతో ప్రయాణించే రైలుగా గుర్తింపు పొందిన పంజాబ్ మెయిల్ ప్రస్తుతం విద్యుత్‌తోనే నడుస్తుంది.

## ప్రాంతీయం

### హైదరాబాద్‌లో ఇండియన్ ఓషన్ ట్యూనా కమిషన్ సదస్సు



2019 జూన్ 9 నుంచి 21 వరకు హైదరాబాద్‌లో జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థ(NFDB) ఆధ్వ ర్యంలో ఇండియన్ ఓషన్ ట్యూనా కమిషన్ ఓ సదస్సు నిర్వహిం చనుంది. ట్యూనా జాతి చేపల సంతతి పెంపొందించడం, వాటి సంరక్షణ, మాంసం ఉత్పత్తిని విస్తృతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 33 దేశాల ప్రతినిధులు పాల్గొనే సదస్సు తొలిసారిగా భారత్‌లో జరుగుతుంది.

### తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



2019 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా 2019 జూన్ 2న హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రసంగించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి జూలై నెలాఖరు నాటికి నిత్యం 2 టీఎంసీల నీటిని ఎత్తిపోయనున్నట్లు ఆయన ప్రకటించారు. తెలంగాణ గత ఐదేళ్లలో సగటున 16.5 శాతం ఆదాయ వృద్ధిరేటు సాధించిందని పేర్కొన్నారు. పేద వర్గాలకు చేయూతగా ఉన్న పింఛన్లను రూ. 1000 నుంచి రూ. 2,016కు పెంచుతున్నట్లు కేసీఆర్ ప్రకటించారు.. వికలాంగుల పింఛన్‌ను రూ. 1,500 నుంచి రూ. 3,016కు పెంచుతున్నామని, వృద్ధాప్య పింఛన్ల వయోపరిమితిని 65 ఏళ్ల నుంచి 57కు తగ్గిస్తున్నామని చెప్పారు. కొత్త పింఛన్లు జూలై 1 నుంచి అందుతాయని వివరించారు.

### తెలంగాణలో రైతుబంధు సాయం పెంపు

రైతుబంధు పథకం కింద చేసేపెట్టుబడి సాయాన్ని రూ. 4 వేల నుంచి రూ. 5 వేలకు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు 2019-20 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అమలు మార్గదర్శకాలను రాష్ట్ర వ్యవసాయశాఖ 2019 జూన్ 1న విడుదల చేసింది. రైతుబంధు పథకం ద్వారా గత ఖరీఫ్, రబీల్లో రైతులకు దాదాపు రూ. 10 వేల కోట్ల మేర ప్రభుత్వం అందించింది. ప్రస్తుతం రెండు సీజన్లకు కలిపి బడ్జెట్లో ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు కేటాయించింది. ఆర్‌బీఐకి చెందిన ఈ-కుబేర్ ద్వారా ప్రతి రైతు ఖాతాలోకి వారికున్న పట్టాదారు భూమి ప్రకారం పెట్టుబడి సాయం జమచేస్తారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3 స్థానాల్లో టీఆర్ఎస్ విజయం

వరంగల్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ ఘన విజయం సాధించింది. మొత్తం మూడు స్థానాలనూ కైవసం చేసుకుంది. వరంగల్‌లో పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నల్గొండ స్థానంలో తేరా చిన్నపరెడ్డి, రంగారెడ్డి స్థానంలో మాజీమంత్రి పట్నం మహేందర్‌రెడ్డి విజయం సాధించారు. తెలంగాణలో శాసన మండలిలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కుర్మయ్యగారి నవీన్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

### తెలంగాణ పారిశ్రామిక విధానానికి గడువు పెంపు

రాష్ట్ర ప్రభుత్వం 2014-19 పారిశ్రామిక విధానాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ విధానాన్ని కొనసాగించాలని సూచించింది.

### కాంగ్రెస్ శాసనసభాపక్షం టీఆర్ఎస్ ఎల్పీలో విలీనం

కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్షం తెలంగాణ రాష్ట్రసమితి శాసనసభాపక్షంలో విలీనమైంది. ఈ మేరకు ఆ పార్టీకి చెందిన 12 మంది శాసనసభ్యులు 2019 జూన్ 6న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని కోరగా, ఉత్తర్వులు జారీ చేశారు. విలీనం కోరుతూ తీర్మానం చేసి లేఖ ఇచ్చిన 12 మంది కాంగ్రెస్ సభ్యులు ఇకపై టీఆర్ఎస్ సభ్యులేనని తెలంగాణ శాసనసభ కార్యదర్శి నర్సింహాచార్యులు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇక ఆ పార్టీకి ఆరుగురు సభ్యులే మిగిలారు.

## వార్తల్లో వ్యక్తులు

### లులు గ్రూప్ చైర్మన్‌కు యూఏఈ 'గోల్డ్‌కార్డ్'

అబుదాబిలో నివాసముంటున్న భారత రిటైల్ దిగ్గజం ఎమ్.ఎ.యూసఫ్ అలి అరుదైన గౌరవం దక్కించుకున్నారు. యూఈఏ నుంచి తొలి గోల్డ్‌కార్డ్ పొంది శాశ్వత నివాస హోదాను అందుకున్న ఈయన కేరళకు వాసి. పద్మశ్రీ పురస్కారం పొందిన ఈయన యూఏఈలోనే అగ్రగామి విదేశీ కుబేరుడు.

### వికీపీడియాలో వెయ్యి రోజుల్లో వెయ్యి వ్యాసాలు



వికీపీడియాలో వెయ్యి రోజుల్లో వెయ్యి తెలుగు వ్యాసాలు రాసి యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరుకు చెందిన వంగరి ప్రణయ్‌రాజ్ అరుదైన ఘనత సాధించారు. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఎంఏ ఆర్ట్స్ (థియేటర్ ఆర్ట్స్) చేస్తున్న ప్రణయ్ 2016 సెప్టెంబర్ 8న తొలి వ్యాసం ప్రారంభించారు. 2016 డిసెంబర్ 16 నాటికి రోజుకో వ్యాసం చొప్పున 100 వ్యాసాలు పూర్తి చేశారు. 2017 సెప్టెంబర్ 7 నాటికి 365 రోజులకు (ఏడాది) 365 వ్యాసాలు రాసి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రశంసలు అందుకున్నారు. తెలంగాణ చరిత్ర, ప్రాధాన్యం గల ప్రాంతాలు, ప్రదేశాలు, ఇతర విశేషాలు కూడా రాయాలని అప్పటి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రణయ్‌ని ప్రోత్సహించారు. లక్ష్యాన్ని మరవకుండా తన పెళ్లి రోజున కూడా వ్యాసం రాసి ప్రణయ్ ప్రత్యేకతను చాటుకున్నారు. 2019 జూన్ 4 నాటికి వికీపీడియాలో వెయ్యి వ్యాసాలు రాయడం పూర్తిచేశారు.

### ఆస్ట్రియా తొలి మహిళా ఛాన్స్‌లర్‌గా బీర్లీన్

ఆస్ట్రియా తొలి మహిళా చాన్స్‌లర్‌గా బ్రిగిట్టీ బీర్లీన్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆస్ట్రియా అధ్యక్షుడు వాన్‌డర్ బెలెన్ 2019 జూన్ 4న ఆమెతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. 2019, సెప్టెంబర్‌లో జరిగే ఎన్నికల వరకూ పనిచేసే సంకీర్ణ ప్రభుత్వానికి ఆమె సారథ్యం వహించనున్నారు.

### ఫిఫా అధ్యక్షుడిగా గియోనో ఇన్‌ఫాంటినో

ప్రపంచ ఫుట్‌బాల్ సమాఖ్య(ఫిఫా) అధ్యక్షుడిగా గియోనో ఇన్‌ఫాంటినో వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో 2019 జూన్ 5న జరిగిన ఫిఫా సభ్యదేశాల పాలకమండలి సమావేశంలో గియోనోను ఫిఫా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2023 వరకు ఈయనే ఫిఫా అధ్యక్షుడు. తొలిసారి 2016లో ఫిఫా అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయన ఫుట్‌బాల్ క్రీడలో ఎన్నో సంస్కరణలు, విప్లవాత్మక మార్పులకు కారణమయ్యారు.

### యూఎన్-ఉమెన్ సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా అనితా భాటియా



ఐక్యరాజ్యసమితిలోని ప్రతిష్ఠాత్మక పదవిలో భారత సంతతికి చెందిన మహిళ అనితా భాటియా నియమితులయ్యారు. మహిళా సాధికారత, స్త్రీ-పురుష సమానత్వంపై కృషి చేసే యూఎన్-ఉమెన్ సంస్థకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఆమెను నియమిస్తున్నట్టు ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ప్రకటించారు.

### జాతీయ భద్రతా సలహాదారుగా అజిత్ దోభాల్

జాతీయ భద్రతా సలహాదారుగా అజిత్ డోభాల్(74) రెండోసారి నియమితులయ్యారు. ఈసారి ఆయన హోదాను కేబినెట్ మంత్రి స్థాయికి పెంచుతూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. నరేంద్రమోడీ ప్రభుత్వం రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత ఇదే తొలి కీలక నియామకం. 2019, మే 31 నుంచి ఐదేండ్ల పాటు పదవీకాలంలో ఉంటారు. వరసగా రెండుసార్లు ఈ పదవిని దక్కించుకున్న తొలి ఎన్ఎస్ఏగా అజిత్ పేరొందారు.

### ఐఎండీ అధిపతిగా మృత్యుంజయ



ప్రముఖ శాస్త్రవేత్త, తుఫాను హెచ్చరికల నిపుణుడిగా పేరొందిన మృత్యుంజయ మొహపాత్ర భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అధిపతిగా నియమితులయ్యారు. ఐఎండీలోని తుపాను హెచ్చరికల డివిజన్‌కు నేతృత్వం వహించిన మృత్యుంజయ, అతని బృందానికి తుఫాన్ల రాక, గాలి వేగం, ప్రజలు, ఆస్తులపై ప్రభావం వంటి హెచ్చరికలను నిక్కచ్చిగా అంచనా వేస్తారనే పేరుంది. ఆయనను సైక్లోన్ మ్యాన్ అని పేర్కొంటారు.

### అమెరికా తాత్కాలిక స్పీకర్‌గా ప్రమీల జయపాల్

అమెరికా ప్రతినిధుల సభ తాత్కాలిక స్పీకర్‌గా ప్రమీల జయపాల్(53) 2019 జూన్ 4న సభా కార్యక్రమాలను నిర్వహించారు. ఆమె ఈ పదవిని అధిష్ఠించిన తొలి దక్షిణాసియా అమెరికన్ మహిళ. ప్రమీల జయపాల్ 2016లో తొలిసారిగా ఈ సభకు ఎన్నికయ్యారు. స్పీకర్‌గా నాన్సీ పెలోసీ కొనసాగుతున్నారు. ఈ బాధ్యతలు వంతుల వారీగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

### విప్రో చైర్మన్ అజీమ్ ప్రేమ్‌జీ పదవీ విరమణ



విప్రో వ్యవస్థాపకులు అజీమ్ హెచ్.ప్రేమ్‌జీ, సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నారు. 2019 జులై 30న ఆయన పదవీ విరమణ చేసి, తనయుడు రిషద్ ప్రేమ్‌జీకి బాధ్య తలు అప్పగించనున్నారు. ప్రస్తుతం రిషద్ సంస్థ ముఖ్య వ్యూహాత్మక అధికారిగా, నాస్కామ్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. కాగా అజీమ్ బోర్డులో నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా, వ్యవస్థాపక చైర్మన్‌గా అయిదేళ్లపాటు (2024 జులై వరకు) కొనసాగనున్నారు. రిషద్ 2019 జులై 31 నుంచి 2024 జులై 30 వరకు పదవిలో ఉంటూ కంపెనీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు.

### థాయ్‌లాండ్ ప్రధానిగా ప్రయూత్ చాన్ ఓచా



థాయ్‌లాండ్ ప్రధానిగా సైనిక జుంటా పార్టీ అధినేత ప్రయూత్ చాన్ ఓచా(65) ఎన్నికయ్యారు. తన సమీప ప్రత్యర్థి థనాత్రోన్ జువాంగ్రోంగ్ రువాంకిట్‌పై విజయం సాధించారు. థాయ్‌లాండ్‌లో ప్రధానిని ఎన్నుకోవడానికి ప్రతినిధుల సభ, సెనెట్ కలిపి 350 సభ్యుల మద్దతు ఉండాలి. 250 మంది సభ్యులున్న సెనెట్‌లో జుంటా పార్టీకి సంపూర్ణ ఆధిక్యం ఉండటంతో కౌంటింగ్ కొనసాగుతుండగానే ప్రయూత్ విజయం ఖరారైపోయింది.

### శుక్లాల చికిత్స నిపుణురాలు డా॥ బాత్ మృతి



కంటి శుక్లాలకు నిర్దిష్టమైన చికిత్సను రూపొందించి, ఎంతో మందికి దృష్టిని ప్రసాదించిన ఘనతను పొందిన డా॥ ప్యాట్రీసియా బాత్ (76) మృతి చెందారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన శాన్‌ఫ్రాన్సిస్కో వైద్య కేంద్రంలో 2019 మే 30న మరణించారు. వైద్య పేటెంట్ పొందిన తొలి ఆఫ్రికన్ అమెరికన్ మహిళా వైద్యురాలిగా డా॥ బాత్ గుర్తింపు పొందారు. 1988లో లేజర్‌ఫేకో ప్రోబ్ అనే ఉపకరణానికి గాను పేటెంట్ సాధించారు. లేజర్ ద్వారా కంటి శుక్లాలను కరిగించేందుకు లేజర్‌ఫేకో ప్రోబ్ తోడ్పడుతుంది.

## అవార్డులు

### అమల్‌రాజ్‌కు 'షాన్ ఈ మహమ్మదిన్' అవార్డు

భారత ఫుట్‌బాల్ జట్టు మాజీ కెప్టెన్ విక్టర్ అమల్‌రాజ్‌కు జీవితకాల సాఫల్య పురస్కారం లభించింది. భారత ఫుట్‌బాల్ రంగానికి చేసిన సేవలకు గాను కోల్‌కతాకు చెందిన ప్రముఖ మహమ్మదిన్ స్పోర్టింగ్ క్లబ్ అమల్‌రాజ్‌ను జీవితకాల సాఫల్య పురస్కారం 'షాన్ ఈ మహమ్మదిన్' అవార్డుతో సత్కరించింది. అమల్‌రాజ్ ఎంఎస్‌సీ తరపున 6 సం॥లు ప్రాతినిధ్యం వహించాడు. ఆ జట్టుకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు.

### దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీకి ఈక్వేటరీ అవార్డు



పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న వారికి ఏటా ఐక్యరాజ్య సమితి ప్రకటించే ఈక్వేటరి అవార్డు 2019 తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ సమీపంలోని డీడీఎస్(దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ)కి దక్కింది. యూఎన్ఓ అనుబంధ సంస్థ అయిన యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (యూఎన్‌డీపీ) ఏటా ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణవేత్తలు, పర్యావరణ పరిరక్షణకు కృషి చేసే సంస్థలను గుర్తించి అవార్డును ప్రకటిస్తుంది.

### సుందర్ పిచాయ్, అడెనా ఫ్రీడ్‌మన్‌కు గ్లోబల్ లీడర్‌షిప్ పురస్కారం

గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, నాస్‌డాక్ అధ్యక్షుడు అడెనా ఫ్రీడ్‌మన్‌లు 2019 ఏడాదికిగాను గ్లోబల్ లీడర్‌షిప్ పురస్కారాలకు ఎంపికయ్యారు. 2007 నుంచి వాషింగ్టన్‌కు చెందిన యూఎస్-ఇండియా బిజినెస్ కౌన్సిల్ (యూఎస్ ఐబీసీ) ఈ పురస్కారాలను అందజేస్తోంది. సాంకేతికతతో నడిచే ఉన్నతశ్రేణి ప్లాట్‌ఫామ్‌లను అందించినందుకు గూగుల్, నాస్‌డాక్ సంస్థల్ని యూఎస్ఐబీసీ గుర్తించి ఆ సంస్థల కీలక అధికారులను ఈ పురస్కారాలకు ఎంపిక చేసింది.

## సైన్స్ & టెక్నాలజి

### తేలియాడే వేదిక నుంచి రాకెట్ ప్రయోగం



అంతరిక్ష పరిశోధన రంగంలో చైనా కీలక ముందడుగు వేసింది. నీటిపై తేలియాడే ప్రయోగ వేదిక నుంచి చాంగ్ ఝెంగ్ 11 వాహక రాకెట్‌ను తొలిసారి విజయవంతంగా నింగిలోకి పంపింది. 2019 జూన్ 5న పసుపు సముద్రంలో ఈ ప్రయోగం చోటుచేసుకున్నట్టు చైనా సెంట్రల్ టెలివిజన్ వార్తాసంస్థ వెల్లడించింది. 'చాంగ్ ఝెంగ్ 11' ఘన ఇంధనంతో నడిచే లాంచ్ వెహికిల్. వాహక రాకెట్‌గా దాన్ని తీర్చిదిద్దారు. అత్యంత తక్కువ సమయంలోనే ఈ రాకెట్‌ను ప్రయోగించొచ్చు. సులువుగా నియంత్రించవచ్చు.

## క్రీడలు

### చాంపియయి లీగ్ విజేత లివర్‌పూల్

యూరోపియన్ క్లబ్ జట్ల మధ్య జరిగిన చాంపియన్ లీగ్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో లివర్‌పూల్ జట్టు చాంపియన్‌గా నిలిచింది. మాడ్రిడ్‌లో 2019 జూన్ 2న జరిగిన ఫైనల్లో లివర్‌పూల్ (ఇంగ్లండ్) 2-0 గోల్స్ తేడాతో టోటెన్‌హామ్ హాట్‌స్పర్ క్లబ్(ఇంగ్లండ్) జట్టుపై గెలిచింది. విజేతగా జట్టుకు కోటీ 90 లక్షల యూరోలు (రూ. 147 కోట్లు) ప్రైజ్‌మనీ లభించింది. చాంపియన్ లీగ్‌లో 1977, 1978, 1981, 1984, 2005లలో విజేతగా నిలిచింది. ఇది ఆరోసారి.

### బీహెచ్ఈఎల్‌లో 24 పోస్టులు

ఉద్యోగ అవకాశాలు

భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్).. వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 24 ఇంజనీరింగ్ ప్రొఫెషనల్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**పని ప్రదేశం:** హైదరాబాద్, బెంగళూరు, ఇండస్ట్రీస్ సెక్టార్-న్యూఢిల్లీ.
**విభాగాలు:** సీనియర్ ఇంజనీర్, డిప్యూటీ మేనేజర్, సీనియర్ డీజీఎం.
**అర్హత:** పోస్టులను బట్టి సంబంధిత సబ్జెక్టులతో బీఈ/బీటెక్, ఎంఈ/ఎంటెక్ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.
**వయసు:** పోస్టులను బట్టి 2019, జూన్ 1 నాటికి 32-48 ఏళ్ల మధ్య ఉండాలి.
**ఎంపిక:** పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు.
**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలి.
**దరఖాస్తు ఫీజు:** రూ.300ంజీఎస్టీ.
**దరఖాస్తులు ప్రారంభం:** జూన్ 10, 2019.
**దరఖాస్తుకు చివరితేదీ:** జూన్ 25, 2019.
**వెబ్‌సైట్:** https://careers.bhel.in

# She sped off really quickly!

## VOCABULARY

**1. Victim** = A person, harmed, injured or killed (బాధితుడు). **eg:** My friend was a victim of the suffering caused by his enemies.

**Antonym:** Criminal/ Culprit (నేరస్థుడు).

**eg:** The person was a criminal and deserved no sympathy from the others.

**2. Destroy** = Put an end to something by destroying or damaging it (నాశనం చేసే స్వభావం గల). **eg:** He destroyed all my plans and enjoying himself in an endless way.

**Antonym:** Repair (మరమ్మతు చేయగల). **eg:** He has repaired the motor car and has been able to run it smoothly.



**3. Transient** = Lasting only for a short time (తాత్కాలికమైన). **eg:** His sister's life was very transient and she died as soon as she was born. **Antonym:** Lasting (శాశ్వతమైన).

**eg:** His prestige lasted for a long time even after his death.

**4. Condescend** = Show feelings of superiority (ఆధిక్యత చూపించడం). **eg:** My neighbour is very condescending and shows feelings of superiority.

**Antonym:** Disapprove (కాదని నిర్ణయించడం).



*Writer*
**M. Suresan**

**eg:** My friend disapproved my superiority to him in every respect.

**5. Evanescent** = Quickly fading (వెంటనే మాయమయ్యే). **eg:** Human life is evanescent and lasts only for a few years.

**Antonym:** Endless (శాశ్వతమైన). **eg:** Their friendship lasted for an endless time.

**6. Indelible** = Not able to be forgotten or removed (తొలగించలేని). **eg:** The event left an indelible impression on his mind and he could never forget it.

**Antonym:** Forgettable (మరచిపోయేది).

**eg:** He was very forgettable of the fact that he was associated with the people he knew.

**7. Credible** = Able to be believed or convincing (విశ్వసనీయత).

**eg:** The boy presented a credible picture of the incident that he had seen.

**Antonym:** Unreliable (విశ్వసనీయత). **eg:** My friend is totally unreliable and always speaks lies.

**8. Nervous** = Easily anxious (చింతించే స్వభావం గల). **eg:** My brother is quite nervous and is afraid of everything.

**Antonym:** Fearless (నిర్భయమైన).

SPOKEN 1042 ENGLISH

**eg:** My friend is quite fearless and can face anybody.

**9. Intransigent** = Unwilling or refusing to change one's views (ఒకరి భావాలు మార్చుకోలేక పోవడం). **eg:** He is quite intransigent and refuses to change his views about anything.

**Antonym:** Amenable (ఒప్పుకునే).

**eg:** My brother is quite amenable and always listens to his elders.

**10. Curiosity** = A strong desire to know or learn something (నేర్చుకునే ఆసక్తి). **eg:** My brother was very curious about learning how he could learn the tactics of his father.

**Antonym:** Usual (మామూలు).

**eg:** Prabhakar is very ordinary and has no desire to learn anything.

## GRAMMAR & USAGE



We are now going to discuss simple, compound and complex sentences.

i) A simple sentence has only one verb, and sometimes a phrase.

**eg:** a) The dog is barking b) Birds live in nests c) The boys are playing. A simple sentence may also have a phrase: a) Sitting on the branch, the koil sang. b) The little girl was carrying a basket in her hand.

ii) A compound sentence has two or more verbs.

**eg:** a) The boys played cricket and the spectators watched. b) You may watch the TV or you can go out to play. c) You can either sit or go out. d) The old man could neither see nor hear. e) The thieves burgled the house and robbed gold and jewellery in the house.

iii) A complex sentence have such words as because, so, although, even though, etc.

**eg:** a) I was sad because I was late to work. b) After the cyclone hit, there was very little left in the house. c) Though I had very little money, I was able to spend on an umbrella. d) He was their little brother, so they pampered him a lot.

## సందేహాలు - సమాధానాలు

■ కింది సందేహాలను నివృత్తి చేయండి.

\- అశోక్ సత్తుపల్లి

1. Please briefly explain about defining and non-defining relative clauses with examples.

A: A defining relative clause is a part of the sentence and it cannot be removed. We usually use a relative pronoun (who, that, which, whose and whom) to introduce a defining relative pronoun. **eg:** a) They are the people who wish to go home. b) This is the pen with which he wrote the letter.

Non-defining Relative Clause: a) They are the people whom we know very well. b) This is the pen with which he wrote the letter. In defining relative clauses we use also 'that' instead of 'who, whom or which'.

A non-defining relative clause, on the other hand, is not necessary for the sentence.

**eg:** a) Surya who I work with is participating in the running race. b) Doctors usually give injections to patients which account for at least 30% of the patients. Here 'which' account for 30% of patients is not necessary. c) Shyam who is talking about one of his brothers works at the famous company.

■ Please translate the following sentences into Telugu.

1. He could have gone unnoticed in a crowd, but once you asked him a question related to Physics or Maths, there was a spark in his eyes.

A: అతడు గుంపులో కలిసిపోయి గుర్తుపట్టలేకుండా ఉన్నాడు. కానీ ఫిజిక్స్ లేదా మ్యాథ్స్‌లో ప్రశ్న అడిగితే అతడి కళ్లలో మెరుపు మెరుస్తుంది.

2. You should have made it.

A: నువ్వు అది చేసి ఉండాల్సింది.

3. She sped off really quickly.

A: ఆమె వెంటనే పరుగు తీసింది.

4. I decided to do a 360 degree spin in the car seat to freak her out.

A: ఆమెను భయపెట్టడానికి నా కారును 360 డిగ్రీలు తిప్పాలని నిర్ణయించుకున్నాను.

5. It was the best decision they could have made it for me.

A: అది వాళ్లు నా కోసం తీసుకున్న నిర్ణయం.

### మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ డెస్క్,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.
email: **english@eenadupratibha.net**

ఇప్పటి వరకు ప్రచురితమైన స్పోకెన్ ఇంగ్లిష్ పాత పేజీల కోసం https://goo.gl/JjLcew లింక్ లేదా ww...net చూడవచ్చు

Eenadu epaper

## నోటీస్ బోర్డు

### ప్రభుత్వ ఉద్యోగాలు

#### బార్క్‌లో వర్క్ అసిస్టెంట్లు

★ ముంబయిలోని భారత అణుశక్తి విభాగానికి చెందిన బాబా అటామిక్ రిసెర్చ్ సెంటర్ (బార్క్) గ్రూప్ సి పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ పోస్టు: వర్క్ అసిస్టెంట్

★ ఖాళీలు: 74

★ అర్హత: పదోతరగతి ఉత్తీర్ణత.

★ వయసు: 01.07.2019 నాటికి 18-27 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎంపిక: ప్రిలిమినరీ టెస్ట్, అడ్వాన్స్‌డ్ టెస్ట్ ఆధారంగా.

★ ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: జులై 1

వెబ్‌సైట్: **https://recruit.barc.gov.in**

#### మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి

★ తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం.. డీబీటీ ప్రాజెక్టు కోసం తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ పోస్టులు - ఖాళీలు: సీఈవో-01, సైంటిఫిక్ ఆఫీసర్-01, టెక్నికల్/ రిసెర్చ్ అసిస్టెంట్-02, ఆఫీస్ సబార్డినేట్-01.

★ అర్హత: పదోతరగతి, ఇంటర్మీడియట్, సంబంధిత విభాగాల్లో పీజీ, ఎంటెక్, పీహెచ్‌డీ, అనుభవం.

★ కాలవ్యవధి: మూడేళ్లు ★ దరఖాస్తు: ఈ-మెయిల్/ ఆఫ్‌లైన్ ★ చివరితేది: జూన్ 10

వెబ్‌సైట్: **www.spmvv.ac.in**

### వాక్-ఇన్స్

#### ఐజీఎన్‌సీఏలో కాంట్రాక్టు పోస్టులు

★ న్యూదిల్లీలోని ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ (ఐజీఎన్‌సీఏ) కాంట్రాక్టు పోస్టుల భర్తీకి వాక్‌ఇన్ నిర్వహిస్తోంది.

★ పోస్టులు-ఖాళీలు: సబ్జెక్ట్ ఇండెక్సర్-04, క్యాటలాగర్/ డేటా ఎంట్రీ ఆపరేటర్-04, లైబ్రరీ ట్రైనీ-03, బుక్ లిఫ్టర్-03.

★ కాలవ్యవధి: 6 నెలలు

★ అర్హత: లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సులో సర్టిఫికెట్, డిప్లొమా, బ్యాచిలర్ డిగ్రీ, మాస్టర్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం.

★ వయసు: 35 ఏళ్లు మించకూడదు.

★ ఎంపిక: రాతపరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ వాక్‌ఇన్ తేదీలు: జూన్ 13, 14

★ వేదిక: ఐజీఎన్‌సీఏ కళా నిధి విభాగం, న్యూదిల్లీ.

వెబ్‌సైట్: **http://ignca.gov.in**

మరిన్ని నోటిఫికేషన్ల కోసం **www.eenadupratibha.net** చూడవచ్చు

# కనుమల నుంచి కడలి వరకు!

**భారత్‌లో ప్రవహించే నదులను హిమాలయ, ద్వీపకల్ప నదులుగా విభజించారు. వాటి జన్మస్థలాలు, ప్రవహించే పరీవాహక ప్రాంతం, ఉపనదుల గురించి పోటీపరీక్షల్లో తరచుగా ప్రశ్నలు వస్తున్నాయి. అభ్యర్థులు వీటిని మ్యాప్ ఆధారంగా అధ్యయనం చేస్తే సులభంగా మార్కులు సాధించవచ్చు.**

ఆర్ఆర్‌బీ
పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ జాగ్రఫీ

## భారతదేశ ద్వీపకల్ప నదీవ్యవస్థ

భారతదేశంలో ప్రవహించే గంగా, సింధు, బ్రహ్మపుత్ర, గోదావరి, కృష్ణా ప్రపంచంలో గొప్ప నదులుగా ప్రసిద్ధి చెందాయి. ఈ నదులన్నీ హిమాలయ పర్వతాలు; పశ్చిమ, తూర్పు కనుమల్లో జన్మించి ప్రవాహ భూభాగ వాలును అనుసరించి బంగాళాఖాతం లేదా అరేబియా సముద్రంలో కలుస్తున్నాయి. దేశంలో ప్రవహిస్తున్న నదుల మొత్తం నీటి పరిమాణంలో సుమారు 90% నీరు బంగాళాఖాతంలో, 10% అరేబియా సముద్రంలో కలుస్తుంది. భారతదేశంలోని నదులను వాటి జన్మస్థలాలు, ప్రవహించే ప్రాంతాల ఆధారంగా హిమాలయ నదులు, ద్వీపకల్ప నదులుగా వర్గీకరించవచ్చు.

### ద్వీపకల్ప నదులు

ద్వీపకల్ప నదులను తూర్పు వైపునకు ప్రవహించే నదులు, పడమర వైపునకు ప్రవహించే నదులుగా విభజించవచ్చు. మహానది, గోదావరి, కృష్ణా, పెన్నా, కావేరి తూర్పు దిశగా ప్రవహించే నదులు. నర్మద, తపతి, మహి, సబర్మతి పశ్చిమ దిశగా ప్రవహించే నదులు.



రచయిత
మాన్యం మురళి
విషయ నిపుణులు




### లక్షణాలు

ఇవి ప్రధానంగా వర్షాధార నదులు. హిమాలయ నదుల్లా జీవనదులు కావు. రుతుపవనాల కాలంలో అధిక నీటిప్రవాహాన్ని కలిగి ఉంటాయి. ఈ నదులు కఠినశిలల ద్వారా ప్రవహిస్తూ అథోక్రమక్షయం చేస్తాయి. ఇవి సాధారణ వేగంతో ప్రవహిస్తూ 'V' ఆకారపు లోయలు, జలపాతాలను ఏర్పరుస్తాయి. నౌకాయానానికి అంతగా అనుకూలం కాదు.

### తూర్పు దిశగా ప్రవహించే నదులు

**మహానది:** ఇది చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని రాయ్‌పూర్ జిల్లాలో గల షిహోవ ప్రాంతంలో జన్మిస్తుంది. చత్తీస్‌గఢ్, ఒడిశాల మీదుగా సుమారు 858 కి.మీ. దూరం ప్రయాణించి ఒడిశాలోని కటక్‌కు దిగువన బంగాళాఖాతంలో కలుస్తుంది. ఇది కటక్ జిల్లాలో డెల్టాను ఏర్పరుస్తుంది. ఈ డెల్టాను ఆనుకొని ఒడిశాలో చిల్కా సరస్సు ఉంది. దీని పరీవాహక ప్రాంతం సుమారు 1,42,000 చ.కి.మీ. ఈ నదిపై ఒడిశాలో హీరాకుడ్ డ్యామ్‌ను నిర్మించారు. దీని ప్రధాన ఉపనదులు ఇబ్, జోంక్, షియోనాథ్, మండ్.

**గోదావరి:** ద్వీపకల్ప నదుల్లో అత్యంత పొడవైన నది గోదావరి. దీన్ని దక్షిణ గంగ, వృద్ధగంగ, ఇండియన్ రైన్ అని కూడా పిలుస్తారు. ఇది మహారాష్ట్రలోని పశ్చిమ కనుమల్లో గల నాసిక్ జిల్లా త్రయంబకం సమీపంలో జన్మిస్తుంది. మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మీదుగా సుమారు 1465 కి.మీ. దూరం ప్రయాణించి బంగాళాఖాతంలో కలుస్తుంది. తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోకి పోలవరం వద్ద ప్రవేశించి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల మధ్య ప్రవహిస్తూ బంగాళాఖాతంలో కలిసే ముందు గౌతమి, వశిష్ఠ, వైనతేయ, తుల్య, భరద్వాజ, కౌశిక, ఆత్రేయ అనే ఏడు పాయలుగా చీలిపోతుంది.
వీటినే సప్తగోదావరి అంటారు. గోదావరి నది పరీవాహక ప్రాంతం సుమారు 3,13,000 చ.కి.మీ. ఇది మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, తెలంగాణ, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో విస్తరించి ఉంది. దీని ప్రధాన ఉపనదులు మంజీర, ప్రాణహిత, ఇంద్రావతి, కిన్నెరసాని, శబరి, సీలేరు.

**కృష్ణానది:** ద్వీపకల్ప నదుల్లో రెండో పెద్ద నది కృష్ణా. ఇది మహారాష్ట్రలోని పశ్చిమ కనుమల్లో మహాబలేశ్వరం వద్ద జన్మిస్తుంది. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మీదుగా సుమారు 1400 కి.మీ. మేర ప్రవహిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు, గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ప్రవహించి హంసలదీవి వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది. కృష్ణానది పరీవాహక ప్రాంతం సుమారు 2,59,000 చ.కి.మీ. ఇది మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తరించి ఉంది. దీని ప్రధాన ఉపనదులు తుంగభద్ర, దిండి, పాలేరు, కొయన, వర్ణ, మున్నేరు, ఘటప్రభ, మలప్రభ.

**పెన్నానది:** దీనికి మరొక పేరు పినాకిని. ఇది కర్ణాటకలోని పశ్చిమ కనుమల్లో గల నందిదుర్గ కొండల్లో జన్మించి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌ల మీదుగా సుమారు 600 కి.మీ. దూరం ప్రవహిస్తుంది. పెన్నానది అనంతపురం జిల్లా హిందూపురం వద్ద ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించి కడప, నెల్లూరు జిల్లాల మీదుగా ప్రవహించి ఊటుకూరు (నెల్లూరు) వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది. దీని ప్రధాన ఉపనదులు జయమంగళి, సగిలేరు, చెయ్యేరు, కుందేరు, పాపాఘ్ని.

**కావేరి నది:** ఇది కర్ణాటకలోని పశ్చిమ కనుమల్లో గల కూర్గ్ జిల్లా బ్రహ్మగిరి కొండల్లో ఉన్న తలకావేరి వద్ద జన్మిస్తుంది. కర్ణాటక, తమిళనాడు మీదుగా సుమారు 805 కి.మీ. ప్రయాణించి తమిళనాడులోని కావేరి పట్టణం వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది. ఇది కర్ణాటకలో శివసముద్ర జలపాతాన్ని, తమిళనాడులో డెల్టాను ఏర్పరుస్తుంది. కావేరి నది పరీవాహక ప్రాంతం సుమారు 81,155 చ.కి.మీ. ఇది ప్రధానంగా కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో విస్తరించి ఉంది. ఈ నదీ జలాల వినియోగం కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య వివాదాస్పదమైంది. దీని ప్రధాన ఉపనదులు హేరంగి, హేమావతి, లోకపావని, కుందా, భవాని, అమరావతి, లక్ష్మణతీర్థ.

**తుంగభద్రా నది:** ఇది తుంగ, భద్ర అనే రెండు నదుల కలయిక వల్ల ఏర్పడుతుంది. కర్ణాటకలోని వరాహ పర్వతాల్లో ఉన్న గంగమూల ప్రాంతంలో జన్మిస్తుంది. దీని మొత్తం పొడవు సుమారు 531 కి.మీ. మొత్తం పరీవాహక ప్రాంతం సుమారు 74,417 చ.కి.మీ. ఇది కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తరించి ఉంది. తుంగభద్రా నది ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. మంత్రాలయ రాఘవేంద్ర స్వామి ఆలయం ఈ నది ఒడ్డున ఉంది. ఇది కృష్ణా నదికి ప్రధాన ఉపనది. తుంగభద్రా నదికి ప్రధాన ఉపనదులు వేదవతి, కుముదవతి, వరద, హంద్రి, హగరి.

**వంశధార నది:** తూర్పు కనుమల్లో పుట్టి బంగాళాఖాతంలో కలిసే నదుల్లో పెద్దది. ఇది తూర్పు కనుమల్లో జైపూర్ కొండల్లో జన్మించి ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌ల మీదుగా ప్రవహిస్తూ శ్రీకాకుళం జిల్లా కళింగపట్నం వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది.

**నాగావళి నది:** దీన్నే లాంగుళ్య నది అని కూడా పిలుస్తారు. ఇది తూర్పు కనుమల్లోని ఒడిశాలో గల రాయగడ కొండల్లో పుట్టి ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌ల మీదుగా ప్రవహిస్తూ శ్రీకాకుళం జిల్లా మోపసుబందురు వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది. దీని ప్రధాన ఉపనది జంఝావతి. ఈ నదిపై ఆసియాలోనే మొదటిదైన రబ్బరు డ్యామ్‌ను నిర్మించారు.

**స్వర్ణముఖి నది:** ఇది చిత్తూరు జిల్లా జార్‌కొండల్లో జన్మించి నెల్లూరు జిల్లాలో బంగాళాఖాతంలో కలుస్తుంది. ఈ నది ఒడ్డున శ్రీకాళహస్తి దేవస్థానం ఉంది.

### అంతర్ భూభాగ నదులు

కొన్ని నదులు వర్షాభావ లేదా ఎడారి ప్రాంతాల్లో ప్రవహిస్తూ సముద్రాల్లో కలవకుండా మార్గమధ్యంలోని ఇసుక రేణువుల్లో అంతమైతే వాటిని అంతర్ భూభాగ నదులు అంటారు. మన దేశంలో ఘగ్గర్, లూనీ ముఖ్యమైన అంతర్భూభాగ నదులు.

## పడమర దిశకు ప్రవహించే నదులు

**నర్మదా నది:** ఇది పడమర వైపు ప్రవహించి అరేబియా మహాసముద్రంలో కలిసే నదుల్లో పెద్దది. ఈ నది మధ్యప్రదేశ్‌లోని అమర్‌కంటక్ పీఠభూమి వద్ద జన్మిస్తుంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, రాష్ట్రాల మీదుగా ప్రవహిస్తుంది. నర్మదా నది మొత్తం పొడవు సుమారు 1312 కి.మీ. దీని మొత్తం పరీవాహక ప్రాంతం సుమారు 99,000 చ.కి.మీ. ఇది వింధ్య, సాత్పురా పర్వతాల మధ్య ప్రవహిస్తుంది.

**తపతి నది:** ఇది పడమర వైపు ప్రవహించే రెండో పెద్దనది. మధ్యప్రదేశ్‌లోని మాల్తాయ్ వద్ద జన్మించి మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల మీదుగా ప్రవహిస్తుంది. ఈ నది పొడవు సుమారు 724 కి.మీ. ఇది నర్మదా నదికి సమాంతరంగా ప్రవహిస్తుంది. గుజరాత్‌లోని గల్ఫ్ ఆఫ్ కంబాట్ వద్ద అరేబియా సముద్రంలో కలుస్తుంది. దీని ప్రధాన ఉపనదులు పూర్ణ, బౌతుల్, గంజాల్, బోరి.




**మహినది:** ఇది మధ్యప్రదేశ్‌లోని వింధ్య పర్వతాల పశ్చిమ భాగంలో సర్దార్‌పూర్‌కు దక్షిణాన జన్మించి మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల మీదుగా ప్రవహిస్తుంది. దీని ప్రధాన ఉపనదులు అనాస్, పనమ్, సోన్.

**సబర్మతి నది:** ఇది రాజస్థాన్‌లోని ఆరావళి పర్వతాల్లో ఉన్న మేవార్ ప్రాంతంలో జన్మించి గుజరాత్‌లోని గల్ఫ్ ఆఫ్ కంబాట్ వద్ద అరేబియా సముద్రంలో కలుస్తుంది. దీని ప్రధాన ఉపనదులు హరా, వాకల్, సీది.

## మాదిరి ప్రశ్నలు




1. కిందివాటిలో సరికానిది?
   1) హిమాలయ నదులు 'U' ఆకారపు లోయలను ఏర్పరుస్తాయి.
   2) ద్వీపకల్ప నదులు 'V' ఆకారపు లోయలను ఏర్పరుస్తాయి.
   3) ద్వీపకల్ప నదులు హిమాలయ నదుల కంటే వేగంగా ప్రవహిస్తాయి.
   4) ద్వీపకల్ప నదులు కఠిన శిలల మీదుగా ప్రవహిస్తాయి.
2. కిందివాటిలో సరైంది.
   1) కృష్ణానది జన్మస్థలం మహాబలేశ్వరం
   2) పెన్నానది జన్మస్థలం బ్రహ్మగిరి కొండలు
   3) మహానది జన్మస్థలం త్రయంబకం
   4) కావేరి నది జన్మస్థలం నందిదుర్గ కొండలు
3. గోదావరి నది కింది ఏ రాష్ట్రంలో ప్రవహించదు?
   1) ఆంధ్రప్రదేశ్ 2) మహారాష్ట్ర
   3) తెలంగాణ 4) ఒడిశా
4. కిందివాటిలో రాయలసీమ జీవనాడిగా పిలుస్తున్న నది
   1) కావేరి 2) స్వర్ణముఖి 3) వైగా 4) పెన్నా
5. కిందివాటిలో మధ్యప్రదేశ్‌లోని మాల్తాయ్ వద్ద జన్మించే నది
   1) మహి 2) తపతి 3) నర్మద 4) సబర్మతి
6. తూర్పు కనుమల్లో పుట్టి బంగాళాఖాతంలో కలిసే నదుల్లో పెద్దది
   1) నాగావళి 2) మహానది
   3) వంశధార 4) జంఝావతి
7. శివసముద్ర జలపాతం ఏ నదిపై ఉంది?
   1) శరావతి 2) కావేరి 3) పెన్నా 4) మాచ్‌ఖండ్
8. అహ్మదాబాద్ ఏ నది ఒడ్డున ఉంది?
   1) తపతి 2) గోదావరి 3) యమున 4) సబర్మతి
9. సాత్పురా పర్వతాలు ఏ నదుల మధ్య ఉన్నాయి?
   1) నర్మద - తపతి 2) నర్మద - మహి
   3) నర్మద - సోన్ 4) తపతి - సబర్మతి

### సమాధానాలు

1-3; 2-1; 3-4; 4-4; 5-2; 6-3; 7-2; 8-4; 9-3.